www.asthram.com

# సామాన్యుడి అస్త్రం

తెలుగు దినపత్రిక

సోమవారం 29 సెప్టెంబర్ 2025

సంగారెడ్డి సంచిక :33 సంపుటి : 1 పేజీలు : 8 వెల : రూ. 5/-

## అండమాన్ లో ఆయిల్ ఇండియాకు జాక్‌పాట్

**న్యూఢిల్లీ:** అండమాన్ తీర ప్రాంత సముద్ర గర్భంలోనూ సహజ వాయువు (గ్యాస్) నిక్షేపాలు బయట పడుతున్నాయి. అండమాన్ దీవుల తూర్పు ప్రాంతంలో తీరానికి 17 కిలోమీటర్ల దూరంలో ఉన్న సముద్రంలో ప్రభుత్వ రంగ కంపెనీ ఆయిల్ ఇండియా లిమిటెడ్ (ఓఐఎల్)కి సహజ వాయువు నిక్షేపాల జాడ లభించింది. ఈ ప్రాంతంలో తవ్విన ఒక అన్వేషణాత్మక బావిలో 295 మీటర్ల లోతులో గ్యాస్ నిక్షేపాల జాడ లభించినట్టు ఓఐఎల్ వెల్లడించింది. అయితే ఈ బావి నుంచి రోజుకు ఎంత మొత్తంలో గ్యాస్ లభించే అవకాశం ఉందనే విషయంపై కంపెనీ ఇంకా ఒక అంచనాకు రాలేదు. నిర్ణీత 2,650 మీటర్లు తవ్వితే గానీ దీనిపై ఒక అంచనాకు రాలేమని అధికార వర్గాలు చెప్పాయి.

## తెలంగాణ గ్రూప్-2 ఫలితాలు విడుదల





**783 పోస్టులకు 782మంది ఎంపిక**

**గ్రూప్-2 సర్వీసులకు సంబంధించి 18 కేటగిరీల్లో 783 ఉద్యోగాల భర్తీకి టీజీపీఎస్సీ 2022 డిసెంబర్ 29న నోటిఫికేషన్ జారీ**

హైదరాబాద్

తెలంగాణలో గ్రూప్-2 ఫలితాలు విడుదలయ్యాయి. ఆదివారం (సెప్టెంబర్28) మధ్యాహ్నం తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఛైర్మన్ బుర్రా వెంకటేశం ఫలితాలను విడుదల చేశారు. 783 పోస్టులకు 782మంది ఎంపికయ్యారు. ఒక పోస్టు మాత్రం భర్తీ కాలేదు. గ్రూప్-2 అబ్బాయిలలో 1.హర్ష వర్ధన్, 2.సచిన్, 3.మనోహర్ రామ్, 4.శ్రీరామ మధు, 5.ప్రితం రెడ్డి టాపర్స్‌లో నిలవగా.. అమ్మాయిలలో 1.వినిషా రెడ్డి, 2.సుస్మిత, 3.శ్రీవేణి, - మిగతా3లో

# మళ్లీ సస్పెన్స్ !




- స్థానిక సంస్థల ఎన్నికలు ఉన్నట్టా.. లేనట్టా..?
- స్థానిక సమరానికి సై అంటోంది రేవంత్ ప్రభుత్వం...!
- ఇటు ఎన్నికలు నిర్వహించేందుకు తామూ సిద్ధమేనంటోంది ఎన్నికల సంఘం.
- అయినా లోకల్ బాడీ ఎలక్షన్స్ గాల్లో దీపమేనా..?
- రిజర్వేషన్లపై జీవో రద్దు చేయాలంటూ వేసిన పిటిషన్లపై విచారణ జరిపిన హైకోర్టు..
- ఎన్నికలను కావాలంటే వాయిదా వేసుకోమడనడం దేనికి సంకేతం..?
- మొన్నటిదాకా ఇదిగో నోటిఫికేషన్ అదిగో నోటిఫికేషన్ అంటూ ప్రచారం జరిగింది
- ఇప్పుడేమో కావాలంటే ఎన్నికలు వాయిదా వేసుకోవచ్చని హైకోర్టు సలహా

హైదరాబాద్

స్థానిక సమరానికి సై అంటోంది రేవంత్ ప్రభుత్వం! ఇటు ఎన్నికలు నిర్వహించేందుకు తామూ సిద్ధమేనంటోంది ఎన్నికల సంఘం. అయినా లోకల్ బాడీ ఎలక్షన్స్ గాల్లో దీపమేనా..? రిజర్వేషన్లపై జీవో రద్దు చేయాలంటూ వేసిన పిటిషన్లపై విచారణ జరిపిన హైకోర్టు.. ఎన్నికలను కావాలంటే వాయిదా వేసుకోమడనడం దేనికి సంకేతం..? ఇప్పుడివే ప్రశ్నలు చర్చనీయాంశమయ్యాయి.. తెలంగాణ ప్రజానీకాన్ని సస్పెన్స్‌లో పడేశాయి..! మాట తప్పేదేలేదు..! మడమ తిప్పేదేలేదు..! బీసీలకు 42 శాతం రిజర్వేషన్లతోనే స్థానిక సమరానికి వెళ్తాం.. సత్తా ఏంటో చూపిస్తామంటూ మాంచి దూకుడు మీదుంది రేవంత్ ప్రభుత్వం. అన్నట్లుగానే రిజర్వేషన్లపై ఉన్న 50 శాతం సీలింగ్ ఎత్తేయడమే కాదు రిజర్వేషన్ల అమలుకు జీవో కూడా జారీ చేసింది. ఇటు స్టేట్ ఎలక్షన్ కమిషన్ - మిగతా3లో

## కాంగ్రెస్-బీజేపీ దొందూ దొందే

- తెలంగాణలో ఉన్నది జాయింట్ వెంచర్ ప్రభుత్వం..
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు
- నల్లమల పులి కాదు.. నల్లమల గుంట నక్క
- కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు గ్యారెంటీ కార్డులు పంచారు..
- అందుకే అచ్చంపేటలో కాంగ్రెస్ బాకీ కార్డు పంచబోతున్నాం.
- ఆరు గ్యారెంటీలు అన్నాడు.. ఎన్నో కథలు చెప్పిండు..
- ఎన్నికల ముందు రేవంత్ రెడ్డి పొంకనాలు కొట్టిండు..
- తెలంగాణలో కొత్త జిల్లాలు ఏర్పాటు చేసుకుంటే.. ఇప్పటి వరకు బీజేపీ ప్రభుత్వం కొత్త నవోదయ స్కూల్ ఇవ్వలేదు.



అచ్చంపేట

సీఎం రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చెలరేగిపోయారు. ఆయన నల్లమల పులి కాదు.. నల్లమల గుంట నక్క అని రేవంత్ రెడ్డిని ఉద్దేశించి కేటీఆర్ సెటైర్లు వేశారు. అచ్చంపేట నియోజకవర్గంలో బీఆర్ఎస్ ఏర్పాటు చేసిన జన గర్జన సభలో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు. నల్లమల పులి కాదు నల్లమల గుంట నక్క, అచ్చంపేట నుండి పారిపోయి కొడంగల్ వచ్చిందని అక్కడి ప్రజలు చెప్తున్నారు. ఈసారి మేము కొడంగల్‌లో తరిమిస్తే ఆ గుంట నక్క ఎటు పోతుందో అని కొడంగల్ ప్రజలు అంటున్నారు. నల్లమల గుంట నక్క అని ఆయనను ఉట్టిగనే అనట్లేదు.. ఎందుకంటే ఓటేస్తే - మిగతా3లో




## ‘నా పార్టీ టాప్‌లో లేదా కింద ఉంటుంది’

- ప్రతిపక్ష కూటమి మూడో స్థానానికి పరిమితమవుతుంది
- తన పార్టీ జన్ సూరజ్ 243 సీట్లలో పోటీ చేస్తుంది
- బీహార్ ఎన్నికలపై ప్రశాంత్‌కిషోర్



## అక్టోబర్ 2న ఖాదీ వస్త్రాలే ధరించండి

- స్వాతంత్ర్య పోరాట సమయంలో స్వదేశీ ఉత్పత్తులపై మహాత్మా గాంధీ ప్రజల్లో పెద్ద ఎత్తున అవగాహన కల్పించారు
- కాలక్రమంలో ఖాదీకి ప్రజాదరణ క్షీణించినప్పటికీ.. గత 11 ఏళ్లుగా మళ్లీ ఖాదీ ఉత్పత్తి పెరిగింది
- ప్రపంచ ఆర్థిక రంగం అస్థిరతను, అనిశ్చితిని ఎదుర్కొంటున్న తరుణంలో మిగతా దేశాల మాదిరిగానే మనం కూడా సొంత ఆర్థిక ప్రయోజనాల విషయంలో అప్రమత్తంగా ఉండాలి
- రాజకీయ పార్టీలు కూడా విభేదాలను పక్కనబెట్టి దీనిపై దేశవ్యాప్త విప్లవానికి నడుం బిగించాలి

## మన వ్యవస్థలోనే ఏదో లోపముంది



- వరుస తొక్కిసలాట ఘటనలపై థరూర్
- దేశంలోని పలు ప్రాంతాల్లో జరుగుతున్న ఇటువంటి ఘటనలు మన వ్యవస్థలో ఉన్న లోపాలను ఎత్తి చూపుతున్నాయి
- భవిష్యత్తులో ఇటువంటి ప్రమాదాలు జరగకుండా ఉండాలంటే ఇకనైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అప్రమత్తమవ్వాలి




## 470 మంది పరిశీలకులు

- బిహార్, మరో 7 రాష్ట్రాలకు 470 మంది పరిశీలకులను నియమించిన ఈసీ
- ఎన్నికలు సజావుగా, నిష్పాక్షికంగా నిర్వహించేలా అధికారులు తమ బాధ్యతలు నిర్వహిస్తారు
- 470 మంది అధికారుల్లో 320 మంది ఐఏఎస్‌లు, 60 మంది ఐపీఎస్‌లు, 90 మంది ఐఆర్ఎస్, ఐఆర్ఏఎస్, ఐసీఏఎస్ సర్వీసులకు చెందిన వారు ఉన్నారు
- అభ్యర్థుల ఎన్నికల వ్యయాన్ని పరిశీలించేందుకు ఎక్స్‌పెండిచర్ అబ్జర్వర్లను నియమించాం

# మా లక్ష్యం ఇదే..

**రాబోయే పదేళ్లలో ప్రపంచంలో ఉండే ఫార్చ్యూన్ 500 కంపెనీలు ఈ భారత్ ఫ్యూచర్ సిటీలో ఉండాలన్నదే మా లక్ష్యం**



- న్యూయార్క్‌లో ఉన్న వాళ్లను ఫ్యూచర్ సిటీకి రప్పిస్తా
- పదేళ్లు సమయం ఇవ్వండి.. న్యూయార్క్‌ను మరిపించే నగరం కడతా..
- ఫ్యూచర్ సిటీపై కొందరు కావాలనే రాజకీయం చేస్తున్నారు
- ఫ్యూచర్ సిటీని అడ్డుకునేందుకు చాలామంది కుట్రలు, కుతంత్రాలు చేస్తున్నారు
- చేయకూడని రాద్ధాంతాలు చేస్తున్నారు
- తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి
- రియల్ ఎస్టేట్ కోసమే ఫ్యూచర్ సిటీ అంటూ విమర్శలు చేస్తున్నారని ధ్వజమెత్తారు.
- ముందుతరాల కోసం చంద్రబాబు, వైఎస్సార్ ఆలోచించారు
- గతం నుంచి భవిష్యత్‌కు పునాదులు వేసుకోవాలని సూచించారు
- ఓ మంచి ఆలోచనతో ఈ అభివృద్ధి కార్యక్రమానికి శ్రీకారం చుట్టాం

హైదరాబాద్

ఫ్యూచర్ సిటీపై కొందరూ కావాలనే రాజకీయం చేస్తున్నారని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రియల్ ఎస్టేట్ కోసమే ఫ్యూచర్ సిటీ అంటూ విమర్శలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. తనకు ఇక్కడ భూములు ఉన్నాయని దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. భవిష్యత్ తరాల కోసమే ఫ్యూచర్ సిటీ నిర్మాణమని ఉద్ఘాటించారు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి. రంగారెడ్డి జిల్లా మీర్‌ఖాన్‌పేటలో భారత్ ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ భవనం, గ్రీన్ ఫీల్డ్ రేడియల్ రోడ్-1 నిర్మాణాలకు శంకుస్థాపన కార్యక్రమం ఆదివారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి ప్రసంగించారు. ముందుతరాల కోసం చంద్రబాబు, వైఎస్సార్ ఆలోచించారని నొక్కిచెప్పారు. - మిగతా3లో



## రద్దీకి అనుగుణంగా ప్రత్యేక బస్సులు

- అధికారులకు మంత్రి పొన్నం ఆదేశాలు
- సద్దుల బతుకమ్మ, దసరా పండుగ సందర్భంగా సొంతూళ్లకు వెళ్లే వారికి రవాణాపరమైన ఇబ్బందులు తలెత్తకుండా పకడ్బందీ చర్యలు
- హైదరాబాద్‌లో ప్రధాన రద్దీ ప్రాంతాలైన ఉప్పల్, ఎల్బీనగర్, ఆరాంఘర్, తదితర ప్రాంతాలకు ప్రయాణికులకు సౌకర్యాలు కల్పించాలి
- ప్రతి బస్ స్టేషన్‌లోనూ ప్రత్యేక అధికారిని నియమించాలి

హైదరాబాద్

బతుకమ్మ, దసరా పండుగల నేపథ్యంలో ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా ప్రత్యేక బస్సులను అందుబాటులో ఉంచండి అని ఆర్టీసీ అధికారులకు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాలు జారీ చేశారు. ఆర్టీసీ ఉన్నతాధికారులతో మంత్రి పొన్నం - మిగతా3లో



## మళ్లీ భారీ ఎన్‌కౌంటర్

- మావోయిస్టుల మృతదేహాలు స్వాధీనం
- భారీ ఎన్‌కౌంటర్‌లో ముగ్గురు మావోయిస్టులు మృతి
- కొన్ని గంటల తర్వాత మావోయిస్టుల వైపు నుంచి కాల్పులు ఆగిపోయాయి
- తాజాగా ఛత్తీస్‌గఢ్‌లో దాదాపు 71 మంది మావోయిస్టులు.. ఒకే సారి రాష్ట్ర ప్రభుత్వం ఎదుట లొంగిపోయిన సంగతి తెలిసిందే

# ఇల్లందకుంటలో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం



**సామాన్యుడి అస్త్రం ఇల్లందకుంట :** ఇల్లందకుంట మండల కేంద్రంలో నూర్ భాషా దూదేకుల సంఘం రాష్ట్ర నాయకుడు ఎండి రఫీ ఆధ్వర్యంలో ఆదివారం సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా రఫీ మాట్లాడుతూ, "75 ఏళ్లలో నూర్ భాషా దూదేకుల కులస్తుల అభివృద్ధి కోసం ఎవరూ ప్రత్యేక బడ్జెట్ కేటాయించలేదు. అయితే తొలిసారిగా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం 30 కోట్ల లోన్ బడ్జెట్ కేటాయించడం చారిత్రాత్మక నిర్ణయం అని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్, మంత్రి అడ్లూరి లక్ష్మణ్, నియోజకవర్గ కాంగ్రెస్ ఇంఛార్జి వొడితల ప్రణవ్ చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించి కృతజ్ఞతలు తెలిపారు. అతను మరింతగా మాట్లాడుతూ నూర్ భాషా దూదేకుల కులానికి బేకరీలు సైకిల్ షాపులు పరుపుల కుట్టు బ్యాండ్ మేళాలు వంటి వృత్తులలోనే జీవనం సాగించాల్సి వస్తోంది. ఇలాంటి వెనుకబడిన కులానికి ప్రత్యేక బడ్జెట్ కేటాయించడం ఆర్థిక ఎదుగుదలకు దోహదపడుతుంది. ఈ దిశగా కృషి చేసిన ముఖ్యమంత్రి మంత్రులకు, రాష్ట్ర గ్రంథాలయ చైర్మన్ రియాజ్ ప్రత్యేక ధన్యవాదాలు అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మండల కాంగ్రెస్ నాయకుడు పెద్ది కుమార్ మాట్లాడుతూ, ముస్లిం మైనార్టీల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందని, ద్విచక్ర వాహనాలు, ఎలక్ట్రిక్ స్కూటీలు, వితంతువులు, ఒంటరి మహిళలకు లోన్ సౌకర్యాలు కల్పిస్తూ అండగా నిలుస్తుందని తెలిపారు. కార్యక్రమంలో ఇల్లందకుంట కబరస్థాన్ అధ్యక్షుడు హుస్సేన్, నూర్ భాషా దూదేకుల సంఘ రాష్ట్ర నాయకులు అన్వర్ బాబు, లాల్ మమ్మద్, మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు అంగార్ పాషా, సిరిసేడు మైనార్టీ సెల్ అధ్యక్షుడు గఫూర్, అక్బర్, అబ్బాస్, అలీ, అబ్దుల్ గని, సర్దార్, కలీల్, హకీమ్ పాషా, మాంసబ్ తదితరులు పాల్గొన్నారు

# గని ప్రమాదంలో మరణించిన కార్మికుల పిల్లలకు సూటబుల్ జాబు ఒప్పందం చేసుకున్న ఎఐటియుసి పై ఆరోపణలు చేసి, నిరూపణకు, బహిరంగ విచారణ కు రాకుండా తోక ముడిచిన రియాజ్ అహ్మద్.

**- సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఉప ప్రధాన కార్యదర్శులు వై.వి.రావు, మడ్డి ఎల్లా గౌడ్ లు.**



**సామాన్యుడి అస్త్రం గోదావరిఖని :**సింగరేణి లో గుర్తింపు సంఘం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఎఐటియుసి) 2025 సెప్టెంబర్ 25న డిప్యూటీ చీఫ్ లేబర్ కమిషనర్ సమక్షంలో యాజమాన్యంతో చేసుకున్న ఒప్పందంపై అవగాహన లేకుండా, బాధ్యతారాహిత్యంగా సోషల్ మీడియాలో అవాకులు చవాకులు పేలిన హెచ్ఎంఎస్ నాయకుడు రియాజ్ అహ్మద్ ను బహిరంగ చర్చకు గోదావరిఖని ప్రెస్ క్లబ్ కు రావాలని చెప్పినప్పటికీ రాకుండా తోక ముడిచాడని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఎఐటియుసి) ఉప ప్రధాన కార్యదర్శులు వై.వి రావు, మడ్డి ఎల్లా గౌడ్ లు మండి పడ్డారు. ఆదివారం ఖని ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో 2009 నవంబర్ 20 న మరియు 2025 సెప్టెంబర్ 25 న జరిగిన ఒప్పంద పత్రాలను వారు తీసుకొని హాజరై మాట్లాడుతూ గని ప్రమాదంలో మరణించిన కార్మికుల వారసులకు సూటబుల్ జాబు విషయంలో గతంలో ఉన్న అర్హతలకు అదనంగా డిగ్రీ, పీజీ చేసిన వారికి కూడా వర్తింపజేయాలని 2025 సెప్టెంబర్ 25న డిప్యూటీ చీఫ్ లేబర్ కమిషనర్ సమక్షంలో ఎఐటియుసి ఒప్పందం చేసుకుంటే, దాన్ని వక్రీకరిస్తూ హెచ్ఎంఎస్ నాయకుడు రియాజ్ అహ్మద్ ఎఐటియుసి పై బురద జల్లే విధంగా కార్మిక వర్గాన్ని తప్పుదోవ పట్టిస్తూ, సోషల్ మీడియాలో చేస్తున్న అసత్య ప్రచారాన్ని వారు తీవ్రంగా ఖండించారు. కార్మిక సంక్షేమం కోసం, వారి హక్కుల పరిరక్షణ కోసం పాటుపడేది కేవలం ఎఐటియుసి మాత్రమేనని కార్మిక వర్గం గ్రహించాలని వారు పేర్కొన్నారు. హెచ్చెమ్మెస్లో నాడు పని చేసిన నీ తోటి సహచరులైన మేరుగు రాజయ్య, నారాయణ రెడ్డి, యాదగిరి సత్తయ్య, దశరథం గౌడ్, వీరాస్వామి తదితరులు నీ నియంతృత్వ పోకడలు భరించలేక నేడు ఎక్కడ ఉన్నారో రియాజ్ ఆత్మ విమర్శ చేసుకోవాలని వారు పేర్కొన్నారు, నీ యూనియన్ లో పని చేసిన నాయకులను ట్రాన్స్ఫర్లు చేస్తే, చార్జిషీట్ లు ఇస్తే కాపాడుకోలేని నువ్వు, వంద ఏండ్ల చరిత్ర కలిగిన ఏఐటియుసి ని విమర్శించడమంటే ఆకాశం పై ఉమ్మివేసినట్లేనని వారు ఎద్దేవా చేశారు. అంతే కాకుండా మీ స్వంత యూనియన్ కార్యాలయాన్ని కూల్చివేస్తె అడ్డుకోలేని నువ్వు ఏఐటియుసి పై విమర్శలు తగదని వారన్నారు. నాడు నాయిని నర్సింహారెడ్డి ని ముంచినట్టు నేడు కవిత ను కూడా ముంచినా ఆశ్చర్యపోవాల్సిన పని లేదని వారు అన్నారు. ఎక్కడో ఉండి సోషల్ మీడియాలో పోజులకె పరిమితమయ్యారు తప్ప కార్మికుల హక్కుల కోసం పోరాడిన దాఖలాలు ఏనాడూ లేవని వారు పేర్కొన్నారు. ఇలాంటి అసత్య ప్రచారాలు మానుకోకపోతే కార్మికులే తగిన బుద్ధి చెప్తారని, ఇప్పటికైనా రియాజ్ అహ్మద్ సోషల్ మీడియా లో ఫోజులు మాని, అగ్రిమెంట్లపై అవగాహన పెంచుకోవాలని, భవిష్యత్తులో తమ నాయకులపై తప్పుడు ప్రచారం చేస్తే ఊరుకునేది లేదని కార్మిక వర్గ సమక్షంలో ప్రత్యక్ష, ప్రతి చర్యలకు పాల్పడతామని వారు హెచ్చరించారు. ఇంకా ఈ సమావేశంలో ఏఐటియుసి కేంద్ర ఆర్గనైజింగ్ కార్యదర్శులు కందుకూరి రాజారత్నం, జూపాక రాంచందర్, అర్జీ వన్, టూ, త్రీ బ్రాంచి కార్యదర్శులు ఆరెల్లి పోషం, జీగురు రవిందర్, మందల రాంచంద్రారెడ్డి సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు గౌతం గోవర్ధన్, నాయకులు మాదన మహేష్,రంగు శ్రీను, బోగ సతీష్ బాబు, ఆకునూరి శంకరయ్య, సిర్ర మల్లికార్జున్, మానాల శ్రీనివాస్, నాయిని శంకర్, బలుసు రవి, గుర్రం ప్రభుదాస్, కారంపూరి వెంకన్న, చెప్యాల భాస్కర్, గొడిశల నరేశ్, వై.లెనిన్ , కండె కీర్తి శేఖర్, పొన్నం రంజిత్, మోటపలుకుల మహేందర్, వెంకటస్వామి, పూరెల్ల శ్రీనివాస్, అగ్గు శ్రీనివాస్, వి.గట్టయ్య, పొనగంటి రాజయ్య, వెంకటేష్, సాదరి రమేశ్, కుమారస్వామి, అనిల్, దాముక శ్రీనివాస్, వీరస్వామి, బండారి మల్లేష్, పోషం, దుగ్యాల తిరుపతి రావు, బండారి క్రాంతి, అమరగొండ పోషం, కె.సంపత్, కె.మల్లెశ్, నక్క రమేశ్, గందం శ్రీనివాస్, నరేశ్, శ్రీనివాస రెడ్డి, లక్ష్మయ్య, ధర్మయ్య ఆఫీస్ కార్యదర్శి తొడుపునూరి రమేశ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

## జనగామ పట్టణంలో ఘనంగా భగత్ సింగ్ జన్మదిన వేడుకలు



**సామాన్యుడి అస్త్రం జనగామ :** ఈరోజు జనగామ పట్టణంలోని సంజయ్ నగర్ లోనీ భగత్ సింగ్ చౌక్ భగత్ సింగ్ విగ్రహానికి పూలమాలవేసి కొబ్బరికాయలు కొట్టి భగత్ సింగ్ ఆలోచన ఆశయాలను కొనసాగించాలని పిలుపునిచ్చిన భగత్ సింగ్ యూత్ వ్యవస్థాపక అధ్యక్షులు మంతెన మణికుమార్ ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈరోజు భగత్ సింగ్ జయంతి సందర్భంగా జనగామ పట్టణంలోని సంజయ్ నగర్ లో నీ భగత్ సింగ్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా జయంతి వేడుకలు జరిపించారు ఈ సందర్భంగా ఈ విగ్రహానికి ఏర్పాటు చేయడానికి కృషి చేసినటువంటి మాజీ మున్సిపల్ కౌన్సిలర్ మరబోయిన పాండు యాదవ్ ని అభినందించారు ఇక్కడ ఉన్న ప్రజలు యువత భారతదేశం కోసం బ్రిటిష్ వాళ్ళతో పోరాడి చిన్న వయసులో దేశం కోసం ప్రాణత్యాగం చేసిన భగత్ సింగ్ ఆలోచన ఆశయాలను ముందుకు తీసుకువెళ్లాలని భారతదేశం క్లిష్ట సమయాల్లో భారత్ పౌరులందరూ ఏకథాటిపై ప్రజలను దేశాన్ని కాపాడాలని దేశం మనకేమిచ్చింది కాదు అని దేశం కోసం మనమేం చేశామన్నది ముఖ్యమని భగత్ సింగ్ చెప్పిన నన్ను చంపగలరు కానీ నా ఆశయాలను చంపలేరు నేను లేకపోవచ్చు కానీ నా ఆశయాలను కొనసాగించేందుకు భారతదేశ ప్రజలు యువత దేశానికి అండగా నిలబడాలని ఈ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో భగత్ సింగ్ యువజన నాయకులు ప్రజలు పాల్గొన్నారు భగత్ సింగ్ జయంతి సందర్భంగా పాల్గొన్న టీం సభ్యులు మాజీ వార్డ్ కౌన్సిలర్ మారబోయిన పాండు యాదవ్,అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంతెన మణికుమార్,అర్జున్ సింగ్, గండి నాగరాజ్,కొంతం శ్రీనివాస్,తాళ్ళపల్లి వాసు,మల్లోజు గిరి,పండుగ నరేష్,గంగారబోయిన మల్లేష్,బొట్ల సాయి,బర్ల ఆంజనేయులు,గట్టుపల్లి బాలస్వామి ,మద్దెల కార్తీక్, మహమ్మద్ అఫ్రోజ్,చల్లోజు నవీన్,వడ్డేపల్లి సాయి, పోచంపల్లి శివ, సంతోష్, మోతె శ్రీకాంత్,సర్దార్ రఫ్తర్ సింగ్, గొల్లూరి చందు,చిక్కుడు నాగేష్,దుసరి శివకృష్ణ, సంషేర్ సింగ్,కీర్తన్ సింగ్, హరి సింగ్,బల్జిత్ సింగ్,బోట్ల శాంసన్, మరియు తదితరులు పాల్గొన్నారు

# భగత్ సింగ్ జయంతి సందర్భంగా చిత్రపటానికి ఘన నివాళులు.

**ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి కూడ రాధాకృష్ణ.**

**మూల్ నివాసి సంఘ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కర్జ వై కుమార్.**




**సామాన్యుడి అస్త్రం పాడేరు :** భగత్ సింగ్ చిత్రపటానికి పూలదండ వేస్తూ నివాళులు అర్పించిన ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి కూడ రాధాకృష్ణ . మూల్ నివాసి సంఘ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కర్జ వై కుమార్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ: భగత్ సింగ్ 1907 సెప్టెంబర్ 28న పంజాబ్‌లోని బంగాలో (ప్రస్తుతం పాకిస్థాన్‌లో ఉంది) జన్మించారు. అతను స్వాతంత్ర్య సమరయోధుల కుటుంబం నుండి వచ్చారుబీ అతని తండ్రి కిషన్ సింగ్, మామ అజిత్ సింగ్ ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు. యుక్త వయసులోనే అతను యూరోపియన్ విప్లవాత్మక ఉద్యమాల గురించి చదివి, సోషలిజం వైపు ఆకర్షితులయ్యారు. విప్లవాత్మక కార్యకలాపాలు హెచ్.ఆర్.ఏ.ఎస్.: అతను హిందూస్తాన్ రిపబ్లికన్ అసోసియేషన్ (హెచ్.ఆర్.ఏ.ఎస్.)లో చేరి, నాయకుల్లో ఒకడిగా ఎదిగారు. కేంద్ర శాసనసభపై బాంబు దాడి: 1929లో, హాని కలిగించే ఉద్దేశం లేకుండా, అణచివేత చట్టాలను నిరసిస్తూ కేంద్ర శాసనసభపై బాంబు దాడి చేశారు. 1931 మార్చి 23న, భగత్ సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్ లను బ్రిటిష్ ప్రభుత్వం ఉరితీసింది. భగత్ సింగ్ తన ధైర్యమైన పోరాటం మరియు దేశం కోసం చేసిన త్యాగాల కారణంగా భారతదేశంలో ఒక గొప్ప స్వాతంత్ర్య సమరయోధుడుగా, అమరవీరుడిగా గౌరవించబడ్డారు. అతను దేశం కోసం మరణించినందున "షహీద్ భగత్ సింగ్" అని పిలుస్తారు. ఈ కార్యక్రమంలో ప్రవీణ్ బన్నీ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ దుర్గామాత ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో కుంకుమార్చన



**సామాన్యుడి అస్త్రం గజ్వేల్ :** గజ్వేల్ పట్టణంలోని ఆర్ అండ్ ఆర్ కాలనీలో గల ఎర్రవల్లి గ్రామంలో శ్రీ దుర్గా మాత ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో దేవి శరన్నవరాత్రులలో భాగంగా ఆదివారం ఏడవ రోజు శ్రీ మహా చండీ దేవిగా దర్శనం ఇవ్వడం జరిగింది, దంపతులతో పూజ కార్యక్రమలు పురోహితులు హరీష్ శర్మ ఆధ్వర్యంలో ప్రతి నిత్యం ఘనంగా పూజ కార్యక్రమలు నిర్వహించడం జరుగుతుంది, ఏడవ రోజు మహచండి రూపంలో అవతరించిన దుర్గ మాత కు కుంకుమార్చన కార్యక్రమం నిర్వహించి అనంతరం దాతల సహాయంతో అన్న ప్రసార వితరణ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా దుర్గ మాత ఉత్సవ కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఆర్ అండ్ ఆర్ కాలనీ ఎర్రవల్లి గ్రామంలో మొట్టమొదటిసారిగా యువత సహాయంతో శ్రీదేవి శరన్నవరాత్రులు నిర్వహించడం జరుగుతుందని అమ్మ కృప కటాక్షలతో ప్రతి సంవత్సరం ఇదే విధంగా ఏర్పాటు చేస్తామని, అక్టోబర్ 4న ఏడుపాయలలో అమ్మవారి నిమర్జనం ఉంటుందని అన్నారు. అన్నప్రసాద వితరణకు సహకరించిన దాతలకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీలు సభ్యులు, కాలనీవాసులు భక్తులు పాల్గొన్నారు.

## ఖని పూల షాపులు వివిధ రకాల షాపు ల వ్యాపారులు విచ్చల విడిగా అమ్మకాలు

**- వాహన దారులకు తప్పని ట్రాఫిక్ తిప్పలు**



**సామాన్యుడి అస్త్రం గోదావరిఖని :** గోదావరిఖని పట్టణం చౌరస్తాలో పూల వ్యాపారులు వివిధ రకాలు వ్యాపార లు రోడ్డు మీద విచ్చల విడిగా అమ్మకాలు చేస్తూ వచ్చే పోయే వాహన దారులకు ఇబ్బంది కి గురిచేస్తూ చౌరస్తా నుంచి రీగల్ షాప్ వరకు టూ వీలర్ వాహనాలకు కూడా పోలేని పరిస్థితి ఎదుర్కొంది ట్రాఫిక్ పోలీసులు చొరవ తీసుకొని ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చూడాలి అని వాహన దారులు కోరుతున్నారు

## ఆడబిడ్డలకు డబ్బు సహాయ వితరణ

**వికలాంగులకు ఒంటరి మహిళలకు వృద్ధులకు తమ వంతు సహాయం**

**గత నాలుగు సంవత్సరాలుగా ఐలయ్య భాగ్యలక్ష్మి దంపతుల సహాయక కృషి**

**ఆడపడుచులకు బతుకమ్మ కానుకగా తమ వంతు 200 మందికి డబ్బును అందజేసిన పుణ్య దంపతులు**



**సామాన్యుడి అస్త్రం కమలాపూర్ :** హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల బీంపెల్లి గ్రామానికి చెందిన సముద్రాల ఐలయ్య భాగ్యలక్ష్మి దంపతులు గత కొన్ని సంవత్సరాలుగా హనుమకొండలో నివాసం ఉంటున్నారు. గత నాలుగు సంవత్సరాలుగా కమలాపూర్ మండలం భీంపల్లి గ్రామ ప్రజలకు. 2022 నుండి 2024 వరకు వికలాంగులకు ఒంటరి మహిళలకు 70 సంవత్సరాలు పైబడిన వృద్ధులకు మరియు నిరుపేద కుటుంబాలకు తమ వంతు సహాయంగా 200 మందికి పైగా నిత్యవసర సరుకులు మరియు డబ్బు సహాయ వితరణ చేశారు ప్రస్తుతం రేపటి రోజున ఆడపడుచుల ప్రత్యేకమైన పండుగ సద్దుల బతుకమ్మను పునస్కరించుకుని 200 మందికి పైగా డబ్బు సహాయ వితరణ చేశారు సముద్రాల ఐలయ్య భాగ్యలక్ష్మి దంపతులు ఇద్దరూ మాట్లాడుతూ బ్రతికినన్ని రోజులు తమకు తోచిన విధంగా పేద ప్రజలకి ఉడుత భక్తి వలె సహాయం అందజేస్తామని ప్రస్తుతం చేస్తున్నామని ఇంకా ముందు ముందు నిరుపేదలకు తమకు తోచిన సహాయం తప్పకుండా అందజేస్తామని పత్రిక ప్రకటనలో

## సద్దుల బతుకమ్మ సందర్భంగా బొంకుంట చెరువు కట్ట రోడ్డును శుభ్రపరుస్తున్న గ్రామ ప్రజలు

**వర్షాల కారణంగా పూర్తిగా బురద మయమైన మట్టి రోడ్డు**

**ఆడబిడ్డల ఆట పాట కార్యక్రమాల కోసం గ్రామ ప్రజలతో పాటు గ్రామపంచాయతీ సిబ్బంది రోడ్డు మరమ్మతులు**

**పెద్ద చెరువు కట్ట ఎల్లమ్మ తల్లి గుడి సమీపంలో బతుకమ్మ ఏర్పాట్లు**



**సామాన్యుడి అస్త్రం కమలాపూర్ :** హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల భీంపల్లి గ్రామంలో రేపటి రోజున సద్దుల బతుకమ్మ పండుగ ఉన్నందున మహిళలు ఆట ఆడుకోవడం కోసం ప్రదేశం మరియు రోడ్డు సరిగా లేనందువలన గ్రామపంచాయతీ నిధులతో గ్రామపంచాయతీలోని సిబ్బంది మరియు గ్రామ ప్రజలు అందరూ కలిసి బోంకుంట చెరువు మట్టి రోడ్డును మట్టితో (మొరం )మరియు కంకరతో రోడ్డును జెసిబి సహాయంతో పాటు గ్రామపంచాయతీ ట్రాక్టర్ తో సక్రమంగా శుభ్రపరిచి ఆడబిడ్డలకు ఎలాంటి అసౌకర్యాలు ఇబ్బందులు లేకుండా దారి గుండా లైట్లను అమర్చినారు. మహిళలకు గ్రామంలో సరైన మైదానం లేనందువలన తీవ్ర ఇబ్బందులకు లోనవుతారేమోనని ప్రస్తుతం మహిళలకు పెద్ద చెరువు ఎల్లమ్మ తల్లి గుడి దగ్గర ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ యొక్క కార్యక్రమం సద్దుల బతుకమ్మను విజయవంతం దిశగా ముందుకు కొనసాగిస్తామని గ్రామపంచాయతీ సిబ్బంది మరియు పాలకవర్గం సర్పంచ్ ప్రకటనలో తెలిపారు

# నీ పాట పంచామృతం..మా నోట ఆవిష్కృతం..

గాన గంధర్వుడు ఎస్పీ బాలు పాటలతో ఆయనకు ఘన నివాళి..

ఎస్పీ బాలు వర్ధంతినీ పురస్కరించుకొని గీతాలతో అలరించిన కళాకారులు..

శ్రీ సరస్వతి కళాపీఠం (ఎస్.ఎస్.కే.పీ) ఆధ్వర్యంలో కార్యక్రమం..

ఈల పాటలతో అలరించిన "ఈల కోకిల" రోజా మధిర..

ప్రత్యేక ఆకర్షణగా షాద్ నగర్ జర్నలిస్ట్ కెపి..

ముఖ్య అతిథిగా హాజరైన టాలీవుడ్ సినీ నటుడు టార్జాన్

ఆద్యంతం ఆసక్తిగా స్వరఝరి







**సామాన్యుడి అస్త్రం షాద్ నగర్ :** ప్రతి ఒక్కరూ అంగీకరించి తీరాల్సిన నిజం.. గాన గంధర్వుడు కీర్తిశేషులు ఎస్పీ బాలసుబ్రమణ్యం పాట పంచామృతం.. అందుకే వర్తమాన కళాకారులందరూ ఆయన పాటలనే ఆలపించి ఆయన వర్ధంతికి నివాళులుగా అర్పించారు.. బాలు పాడిన అత్యద్భుతమైన తెలుగు, హిందీ పాటలతో అలరించారు. శ్రీ సరస్వతీ కళా పీఠం (ఎస్.ఎస్.కే.పి) ఆధ్వర్యంలో కేపీ హెచ్ బిలో గల "ప్రికాస స్టూడియో"లో ఆదివారం ఈ కార్యక్రమం జరిగింది. కళా పీఠం నిర్వాహకురాలు రోజా మధిర, వేణుగోపాల్ దంపతుల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో బాలు పాటల పూతోటలో బాలు స్వర సుగంధాలను వెదజల్లాయి. ఈ సందర్భంగా కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన టాలీవుడ్ సినీ నటుడు టార్జాన్ (లక్ష్మీనారాయణ), విజయవాడ బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు భావనారాయణ కళాకారులను సత్కరించారు. కళా పీఠం అధినేత్రి రోజా మధిర తన కీల గానంతో శంకర నాదశరీరాపర పాటను అమోఘంగా పాడగా జర్నలిస్ట్, కళాకారుడు ఎండి ఖాజాపాషా (కేపి), శ్రీరామ నీ నామము ఎంతో రుచిరా.. అనే భక్తి గీతంతో కార్యక్రమం ప్రారంభించడం విశేషం.

**స్వరాల వరాలు..**

ఎన్నిసార్లు విన్న హృదయానందాన్ని కలిగించే ఎస్పీ బాలసుబ్రమణ్యం పాటలను మరోసారి పాడి కళాకారులు అలరించారు. ఈ సందర్భంగా నిర్వాహకురాలు రోజా మధిర ఓంకార నాదాలు సంధానమౌ గానమే శంకరాభరణం.. అనే పాటను ఈలపాటగా పాడి అందరినీ ఆశ్చర్యపరిచారు. అదేవిధంగా స్వప్న వేణువేదో పాటను కూడా.. ఆమె ఈలపాటగా పాడి ఆకట్టుకున్నారు. ఇక శంకరనాథ శరీరాపర.. అంటూ గొట్టిపాటి రామారావు, పల్లవించవా నా గొంతులో.. అంటూ జయప్రభ (జేపీ), ప్రణయ రాగ వాహిని.. అంటూ రామారావు, రత్నకుమారి, ఇంటింటి రామాయణం వింతైన ప్రేమయణం.. అంటూ కేపి, రమణి, కలిసే కళ్ళలోన.. అంటూ జయప్రభా, రోజా మధిర, ఒక దేవత గుడిలో అంటూ రత్నా , రామారావు, కురిసింది వాన నా గుండెలోన.. అంటూ జేపీ, రమణి అలరించారు. రామారావు ,జెపి ల కాంబినేషన్లో ఎన్నాళ్లో వేచిన ఉదయం.. రామారావు, రోజాల ఇందువదన కుందరదన పాటలు ఆకట్టుకున్నాయి. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి తిరిగి కార్యక్రమాన్ని కొనసాగించారు. దేవీ మౌనమా శ్రీదేవి మౌనమా అంటూ సబితా , జెపి, ప్రియరాగాలే గుండెలోన పొంగుతున్న ఈ వేళ.. అంటూ రామారావు, రోజా, నింగి నేల ఒకటాయనే అంటూ రత్నకుమారి ,రామారావు తమ గానామృతాన్ని కొనసాగించారు. ఇక రామారావు, జర్నలిస్ట్ కెపిల ఆధ్వర్యంలో ప్రతి రాత్రి వసంత రాత్రి పాట ఆకట్టుకుంది. అలాగే జర్నలిస్టు కేపీ ప్రత్యేకంగా మైనే ప్యార్ కియా సినిమాలోని మేరే రంగు మే, ఏక్ దూజే కేలియే సినిమాలోని తేరే మేరే బీచ్ మే.. లాంటి హిందీ పాటలతో ఆకట్టుకున్నారు. పీపుల్స్ ఎన్కౌంటర్ సినిమాలోని ముక్కలైన రెక్కలతో.. విప్లవ పాట కార్యక్రమానికి హైలైట్ గా నిలిచింది. ఇక అందెల రవళిది పాట కార్యక్రమాన్ని ఆకట్టుకుంది... నేనీదరిని నువ్వాదరిని.. పాటలతో రామారావు ఆకట్టుకోగా, మొదటిసారి ముద్దు పెడితే, ఊరికి చెప్పకు.. వంటి హుషారైన పాటలతో కేపీ, సబితలు దుమ్ము దులిపారు. యమగోలలోని ఆడవే అందాల సురభామిని పాటను రామారావుతోపాటు రోజా, రత్న కుమారి, రమణి పాడి మైమరిపించారు. ఇక కేపి, జెపి లు కలిసి పాడిన దళపతి సినిమాలోని సింగారాలపైరులోన పాట కూడా ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. కేపీ తో కలిసి రత్నకుమారి పాడిన నవ్వవే నా చెలి పాట కూడా ఆలరించింది. స్నేహమేరా జీవితం రామారావు పాడి సభలో చప్పట్లు కొట్టించారు. అధ్యంతం ఆసక్తికరంగా సాగిన ఈ కార్యక్రమంలో పాటలు పరవశింపజేశాయి. గాన ప్రియులను పులకింపజేశాయి.

**అద్భుతం.. అమోఘం..**

బాలు గారి పాటలతో అధ్యంతం అద్భుతంగా, అమోఘంగా పాడి గాయకులు ఆకట్టుకున్నారని సినీనటుడు టార్జాన్ (లక్ష్మీనారాయణ) అన్నారు. కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ కేపీ ఎంత బిజీగా ఉంటారో తనకు తెలుసని అయినా పాటలను విపరీతంగా ప్రేమిస్తాడు కాబట్టి ప్రత్యేకంగా ఈ కార్యక్రమానికి సమయం కేటాయించాడని ప్రశంసించారు. ఇక్కడ అందరూ చిన్న పిల్లల్లా మారిపోయి సంతోషంగా పాటలు పాడుతుంటే ఎంతో ఉల్లాసంగా అనిపిస్తుందని అన్నారు. నిర్వాహకురాలు రోజా మధిర పాడిన ఈలపాటను ప్రత్యేకంగా అభినందించారు. తనను సొంత సోదరుడిలా భావిస్తున్నానని ఈ సందర్భంగా తెలిపారు. బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు, న్యాయవాది భావనారాయణ మాట్లాడుతూ గానగంధర్వుడు ఎస్పీ బాలసుబ్రమణ్యం పేరిట ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం చాలా సంతోషాన్నిచ్చిందని అన్నారు. గంగిగోపాలు గరిటెడైనను చాలు.. అన్న రీతిలో గాయకులంతా మంచి మంచి పాటలను ఎంపిక చేసుకొని పాడారని ప్రశంసించారు. ఒక పిల్ల కాలువగా మొదలై సప్త సముద్రాలుగా మారిన బాలు ప్రతి గాయకుడికి ఆదర్శమని అన్నారు. జర్నలిస్ట్ కేపీ మాట్లాడుతూ కళాపీఠం ద్వారా పాడే అవకాశం దొరకడం అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. రెండు తెలుగు రాష్ట్రాల కళాకారులను ఒక వేదిక మీదికి తీసుకువచ్చిన ఈ కార్యక్రమం ప్రశంసనీయమైనదని పేర్కొన్నారు. ఎవరి పాట విని నిత్యం పరవశిస్తామో అలాంటి గానగంధర్వునికి ఈ పాటలను అంకితం చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమానికి తరలివచ్చి పూర్తిస్థాయిలో విజయవంతం చేసిన కళాకారులు అందరికీ నిర్వాహకురాలు రోజా మధిర, వేణుగోపాల్ దంపతులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ న్యాయవాది వేణుగోపాల్, షాద్ నగర్ సీనియర్ జర్నలిస్టులు కస్తూరి రంగనాథ్, నర్సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు

## నడుస్తున్నది డిజిటల్ మీడియా యుగం

మారుతున్న కాలానికి అనుగుణంగా ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా




**సామాన్యుడి అస్త్రం జమ్మికుంట :** గ్రామీణ ప్రాంత విలేకరులు అప్డేట్ కావాలని వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా జమ్మికుంట మండల అధ్యక్షులు అంబాల ప్రభాకర్ కోరారు..ఆదివారం జమ్మికుంట ఆర్ట్ గ్యాలరీలో సంఘ సమావేశం జరిగింది సభ్యులను ఉద్దేశించి ప్రసంగిస్తూ డిజిటల్ మీడియా ప్రవాహంలో ప్రధాన స్రవంతి ప్రధాన న్యూస్ ఛానల్ కొట్టుకుపోతున్నాయని ఈ సందర్భంలో వృత్తి నైపుణ్యాలను పెంపొందించుకోవడానికి ప్రతి ఒక్క గ్రామీణ జర్నలిస్టులు పాటుపడాలని ఆయన కోరారు..దీనికోసం ప్రెస్ అకాడమీ సౌజన్యంతో శిక్షణ తరగతులను నిర్వహిస్తుందని ఆయన అన్నారు సంఘ సభ్యులు గురు తరమైన బాధ్యతలు కలిగి ఉండాలనీ అస్సాంగాకిక కార్యకలాపాలకు పాల్పడితే ఉపైక్షించపోమని ఇతర యూనియన్లలో కూడా కొనసాగుతామంటే భావ్యం కాదని అన్నారు.. ప్రధాన కార్యదర్శి రాధాకృష్ణ మాట్లాడుతూ..ఇటీవల కుమార్ యాదవ్ పట్ల ప్రజాప్రతినిధి ప్రవర్తించిన విధానాన్ని తీవ్రంగా ఖండించారు.. తాను డబ్ల్యూ జే ఐ నుండి వెళ్ళిపోతున్నట్టుగా వస్తున్న పుకార్లు ఎవరు నమ్మవద్దని ఆయన కోరారు డబ్ల్యూ జే ఐ పటిష్టత కోసం తాను అహర్నిశలు కృషి చేస్తాను అని హామీ ఇచ్చారు.. ఇంకా ఈ కార్యక్రమంలో.. పలువురు జర్నలిస్టులు ప్రసంగించారు ఇటీవల తనకు జరిగిన సంఘటన గురించి జర్నలిస్టు కుమార్ యాదవ్ వివరించారు..

## భగత్ సింగ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన మద్దెల కార్తిక్



**సామాన్యుడి అస్త్రం జనగామ :** బ్రిటిషర్లపై తిరుగుబాటు చేసి 23 ఏళ్ల వయసులోనే ఉరి కొయ్యను ముద్దాడిన వీరుడు భగత్ సింగ్ జయంతి సందర్భంగా జనగామ పట్టణంలోని భగత్ సింగ్ విగ్రహానికి పూలమాల నివాళులు అర్పించిన మీ జనగామ అమ్మ ఫౌండేషన్ టీమ్ సభ్యుడు మద్దెల కార్తిక్

## తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం సమావేశం



**సామాన్యుడి అస్త్రం జనగామ :** జనగామలో యూనిట్ సర్వసభ్య సమావేశం మరియు యూనిట్ ఎన్నికలు ఈ రోజు నిర్వహించడము జరిగింది.ఈ కార్యక్రమానికి జిల్లా అధ్యక్షులు ఎన్. మహేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి హరిబాబు సమక్షంలో మాజీ జిల్లా అధ్యక్షులు శ్రీ రామన్న సీనియర్ సభ్యులు మరియు మాజీ రాష్ట్ర బాధ్యులు శ్రీ వి యాదవ రెడ్డి పాల్గొనగా ఎన్నికల అధికారులుగా టి మల్లికార్జున్ మరియు బి శంకరయ్య నిర్వహణలో ఈరోజు ఎన్నికలు నిర్వహించబడ్డాయి. ఈ ఎన్నికలలో జనగామ యూనిట్ అధ్యక్షులు: కసిరెడ్డి మహబూబ్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి: కొక్కొండ జగదీశ్వర చారి, ఆర్థిక కార్యదర్శి: హుస్సేన్ రియాజుల్లా అసోసియేట్ అధ్యక్షులు వి విజయకుమార్,ఉపాధ్యక్షులు ఆజం అలీ, మహిళా ఉపాధ్యక్షురాలు: జి ఉమాదేవి, సంయుక్త కార్యదర్శి: టీ జ్ఞానేశ్వర్ఆర్గనైజింగ్ సెక్రటరీ: ఆర్. లక్ష్మణ్, ప్రచార కార్యదర్శి: బి కృష్ణమూర్తి, జిల్లా కౌన్సిలర్లుగా జి రమాదేవి, ఎం నిరంజన్ రెడ్డి, వి విమలాదేవి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి పేరు పేరునా దన్యవాదాలు

# జాషువా సాహిత్యం చరిత్రకు అజరామరం మఠంలో ఘనోత్సవంజాషువా జీవితం మనందరికీ దీప్తిమంతమైన ఆదర్శం




**సామాన్యుడి అస్త్రంహుకుంపేట** అల్లూరి సీతారామరాజు జిల్లా మఠం పంచాయతీలో సమరసతా స్వరం జాతీయ గళంజాషువా 130వ జయంతి ఉత్సవాలు మఠంలో ఘనంగా"జాషువా జీవితం మనందరికీ ఆదర్శం" బీజేపీ జిల్లా అధ్యక్షురాలు మఠం శాంతి కుమారి హుకుంపేట, సెప్టెంబర్ 28: దేశ స్వాతంత్ర్య ఉద్యమం లో అక్షరాయుధంతో పోరాడి సమాజంలో మానవ సమానత్వానికి అఖండ స్వరం వినిపించిన మహాకవి గుర్రం జాషువా 130వ జయంతి వేడుకలు హుకుంపేట మండలం మఠం గ్రామంలో బీజేపీ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి.జిల్లా అధ్యక్షురాలు మఠం శాంతికుమారి, రాష్ట్ర కార్యదర్శి రెడ్డి పావని నేతృత్వంలో జాషువా చిత్రపటానికి పూలమాలలు వేసి పుష్పాంజలి ఘటిస్తూ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. అనంతరం మఠం శాంతికుమారి మాట్లాడుతూ "గుర్రం జాషువా తన సాహిత్య శక్తితో స్వాతంత్ర ఉద్యమానికి ఊతమివ్వడమే కాకుండా, సమాజంలో ఉన్న వర్గ విభేదాలను చెరిపి సమరసతకు వేదిక వేశారు. ఆయన రచించిన 'గబ్బిలం' లాంటి కవితలు ప్రక్కనే ఉన్న వాస్తవాల్ని ప్రతిబింబిస్తూనే మానవ స్వరూపాన్ని మేల్కొలిపాయి. అణగారిన వర్గాల పరిస్థితిని ఆయన పద్యాలు ప్రఖ్యాతి చేశాయి. అందువల్ల ప్రతి కుటుంబం ఆయన రచనలు చదివి, పిల్లలకు పరిచయం చేయాలని అందరినీ కోరుతున్నాను. జాషువా జీవితం మనందరికీ ఆదర్శం కావాలి" అని పేర్కొన్నారు.రాష్ట్ర కార్యదర్శి రెడ్డి పావని మాట్లాడుతూ "జాషువా కేవలం కవి మాత్రమే కాక, సామాజిక సంస్కర్త. ఆయన శక్తివంతమైన పదజాలం దేశానికి చైతన్యం కల్పించిందని, బలహీన వర్గాల హక్కుల కోసం ఆయువు పట్టు పట్టిన కవిగా నిలిచారన్నారు.ఈ వేడుకలో జిల్లా ఉపాధ్యక్షురాలు సత్యవతి, మహిళా మోర్చా జిల్లా ఉపాధ్యక్షురాలు లక్ష్మి, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఎం. గోపాలపాత్రుడు, జిల్లా కోశాధికారి ఆనంద్, బీజేపీ సీనియర్ నాయకుడు డి. రామలింగం తో పాటు మహిళలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సభలో జాషువా సాహిత్య వారసత్వాన్ని తరాలు తరాలకి అందించాలన్న సంకల్పం వ్యక్తమైంది.

## పంచాయతీ దారి శుభ్రం చేసిన కొంతిలిప్రజలు

సిధంస్వచ్ఛంద శ్రమతో పంచాయతీకి దారిప్రశస్తం చేసిన గ్రామస్తులు ప్రజల కష్టానికి నమస్కరించిన పంచాయతీ దారి "






**సామాన్యుడి అస్త్రం హుకుంపేట :** కొంతిలి గ్రామ పంచాయతీ భవనానికి వెళ్లే ప్రధాన మార్గం కొంతకాలంగా పొదలు, అడవి వృక్షాలతో కప్పేసి ఉండటంతో గ్రామస్తులు ఇబ్బందులు పడుతున్నారు. ప్రజా సమస్యగా మారిన ఈ అంశాన్ని ఆలస్యం చేయకుండా స్వయంగా ముందుకు వచ్చి శ్రమదానం చేశారు.గ్రామ పెద్దలు, యువత కలసి పొదలు నరికారు, ముళ్ల చెట్లను తొలగించి పంచాయతీకి సులభంగా వెళ్లే మార్గాన్ని సమకూర్చారు. "స్వచ్ఛమైన పరిసరాలు కూడా మన బాధ్యతే" అన్న భావనతో అందరూ ఒకే తాటిపైకి రావడం విశేషం.గ్రామస్తుల నిజాయితీ పరమైన ప్రయత్నాన్ని స్థానికులు ప్రశంసించారు. పంచాయతీకి దారి సులభమవడంతో పౌర సేవలు పొందడం ఇక్కడి ప్రజలకు మరింత సౌలభ్యం కానుందని వారు భావిస్తున్నారు.కొంతిలి గ్రామ పంచాయతీ భవనానికి వెళ్లే మార్గం వృక్షాలు, పొదలతో కమ్ముకుపోవడంతో గ్రామస్తులు స్వయంగా కలిసికట్టుగా శ్రమించి శుభ్రం చేశారు.

# మఠంలో నవరాత్రి ఆరంభం శ్రీ దుర్గామాత విగ్రహా ప్రతిష్టసాంప్రదాయ శోభతో నవరాత్రి వేడుకలు



**సామాన్యుడి అస్త్రం హుకుంపేట :** హుకుంపేట మండలంలో గల మఠం పంచాయతీలో ఉత్సాహం భజనలు, సాంస్కృతిక కార్యక్రమాలతో నవరాత్రి జ్వలనంఆంధ్ర వనవాసి కళ్యాణ్ ఆశ్రమం మఠం పరిసరాలు ఆదివారం నాయనమ్మలతో కళకళలాడాయి. నవరాత్రి మహోత్సవాల ప్రారంభోత్సవం సందర్భంగా ఈ రోజు మఠ ప్రాంగణంలో పవిత్ర వాతావరణం నిండిపోయింది. శ్రద్ధాభక్తులతో స్థానిక మహిళలు, పంచాయతీ పెద్దలు, గ్రామ ప్రజలు సమకూరి శ్రీ దుర్గామాత అమ్మ వారి ప్రతిమను ఘనంగా ప్రతిష్ఠించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద మంత్రోచ్చారణల మధ్య, గజమాలలు, పుష్పార్చనలతో అమ్మవారిని అలంకరించడం జరిగింది.పూజా కార్యక్రమాల అనంతరం భక్తులు శ్రద్ధతో ఆరతులు సమర్పించి అమ్మవారి సేవలో తలమునకలయ్యారు. నేటి రాత్రి భక్తి భరిత భజన కార్యక్రమం నిర్వహించనుండగా, చిన్నారులు, యువతులు పాల్గొనే సాంస్కృతిక ప్రదర్శనలు కూడా సమకూరనున్నాయి. గ్రామంలో ఆనందభేరి మ్రోగుతూ ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.ఉత్సవాల ప్రారంభ దినమే ఎంతో ఆహ్లాదకరంగా సాగడంతో, వచ్చే తొమ్మిది రోజుల పాటు మరిన్ని విశేషాలు భక్తులకు అందిస్తాయని నిర్వాహకులు తెలియజేశారు. గ్రామ ప్రజల భాగస్వామ్యంతో నవరాత్రి మహోత్సవాలు సాంప్రదాయ భక్తి, ఉత్సాహాల సమాహారంగా కొనసాగనున్నాయని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర బీజేవైఎం కార్యవర్గ సభ్యులు మినుముల గోపాల్ పాత్రుడు. బీజేవైఎం అల్లూరి జిల్లా పాంగి మత్య కొండబాబు, గ్రామస్తులు పంచాయతీ ప్రజలు పాల్గొన్నారు.

# బానోత్ బాలాజీ కుటుంబాన్ని పరామర్శించిన సీపీఐ(ఎం) రాష్ట్ర, జిల్లా నేతలు

**సామాన్యుడు అస్త్రం వైరా :** ఏన్కూరు మండలంలోని హిమామ్ నగర్ గ్రామానికి చెందిన సీపీఐ(ఎం) సీనియర్ నేత, గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు బానోత్ బాలాజీ, అమలల తనయుడు బానోత్ శ్యామ్ లాల్ దశదిన కార్యక్రమం ఆదివారం ఏన్కూరులోని సాయి ఠాగూర్ ఫంక్షన్ హాల్లో జరిగింది. ఈ కార్యక్రమానికి వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ప్రజా సంఘాల ప్రతినిధులు, బంధుమిత్రులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. నాయకులంతా శ్యామ్ లాల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి, ఘనంగా అంజలి ఘటించారు. శ్యామ్ లాల్ వ్యక్తిత్వాన్ని స్మరించుకున్నారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్, జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు హాజరై బానోత్ బాలాజీని, ఆయన కుటుంబాన్ని పరామర్శించారు. కుమారుడిని కోల్పోయిన ఆ తల్లిదండ్రులను, కుటుంబ సభ్యులను ఓదార్చి, వారికి ధైర్యం చెప్పారు. ఈ దశదిన కార్యక్రమానికి సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొంతు రాంబాబు, తాళ్లపల్లి కృష్ణ, వైరా డివిజన్ కార్యదర్శి భూక్య వీరభద్రం, చెరుకుపల్లి కుటుంబరావు, సుంకర సుధాకర్, అమరనేని కృష్ణ, ఐద్వా జిల్లా అధ్యక్షులు మేరుగు రమణ, జిల్లా నాయకురాళ్ళు గుడిమెట్ల రజిత, తాళ్ళపల్లి విజయ, భూక్యా విజయ, తూము సుధాకర్, నాయకులు



అనుమోలు రామారావు, బాజోజు రమణ, షేక్ మజీద్, ఏన్కూరు మండల కార్యదర్శి దొంతబోయిన నాగేశ్వరరావు, ఇటికాల లెనిన్, ఏర్పుల రాములు, భూక్య లక్ష్మ, గుడ్ల వెంకటేశ్వర్లు, పాపకంటి నాగార్జున తదితరులు పాల్గొని తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# భగత్ సింగ్ పోరాటస్ఫూర్తితో విద్యార్థులు యువకులు ఉద్యమించాలి

భగత్ సింగ్ జీవిత చరిత్ర ఫాఠ్య పుస్తకాల్లో చేర్చాలి

భగత్ సింగ్ జాతీయ ఉపాధి హామీ చట్టాన్ని రూపొందించి అమలు చేయాలి

**సామాన్యుడు అస్త్రం వైరా :** జూలూరుపాడు మండలంలో ఏఐఎస్ఎఫ్-ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో భగత్ సింగ్ 118వ జయంతిని ఘనంగా నిర్వహించార్ను ఈ సందర్భంగా భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి గుగులోతు వంశీ, ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్కె చాంద్ పాషా మాట్లాడుతూ భగత్ సింగ్ జీవితం భారత దేశ యువత స్ఫూర్తి దాయకమని ,అటువంటి మహనీయుని త్యాగాలను నేటి సమాజానికి తెలియజేసే భాద్యత పాలకులదేనని వారు అన్నారు. భగత్ సింగ్ జయంతిని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశార్నుతక్షణమే భగత్ సింగ్ జాతీయ ఉపాధి హామీ చట్టాన్ని రూపొందించి యువతకు ఉద్యోగాలు కల్పించాలని వారు డిమాండ్ చేశార్ను ప్రజల ఐక్యతను చీల్చే మతోన్మాద రాజకీయలు నేడు దేశంలో విచ్చలవిడిగా కొనసాగుతున్నాయని ,స్వాతంత్ర్య ఉద్యమ కాలంలోనైనా,నేటి కాలంలోనైనా అసలు సమస్యల నుంచి ప్రజల దృష్టి మరల్చి దోపిడీదారులకు ఉపకరించే,దేశ ద్రోహ కర్తవ్యాన్నే మతోన్మాదు శక్తులు నెరవేరు స్తున్నాయని వారు అన్నార్ను దేశ స్వాతంత్ర్య ధ్యేయంగా ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడిన భగత్ సింగ్



స్వాతంత్ర్య అనంతరం కుల, మతాలకు అతీతంగా ధనిక,పేద తారతమ్యాలు లేని సమసమాజ స్థాపన కోసం భగత్ సింగ్ కలలు కన్నాడన్నార్ను భగత్ సింగ్ భారత దేశ స్వాతంత్ర్య కోసం చేసిన పోరాటం ఆలోచనలు,ఆయన చూపిన కార్యాచరణ,మనకు తరగని స్ఫూర్తిగా నిలుస్తాయ న్నార్నుఇనుప కండరాలు, ఉక్కునరాలు గల యువత దేశానికి అవసరం అని ప్రభోదించి స్ఫూర్తిగా నిలిచి ఆత్మవిశ్వాసంకు మించిన ఆయుధం లేదని చాటి చెప్పిన మహనీయుడు భగత్ సింగ్ ప్రేరణతో, యువజనులతో మమేకమై ఉత్తేజ భరితమైన ఉద్యమాలు సాగిస్తామని వారు పేర్కొంటున్నారు ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు నవీన్, రామ్, గణేష్, సుమన్ నాయకులు సతీష్,రాము ,భద్రం వెంకటేష్ తదితరులు నివాళులర్పించారు

# . లంబాడాలను తొలగించాలని ఆదివాసీ సంఘాలు నిర్వహించిన ధర్మ యుద్ధం విజయవంతం

భద్రాచలం- ఎటపాక

. ఆంధ్ర తెలంగాణ నుండి వేలాదిగా తరలివచ్చిన ఆదివాసులు.

ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజా శ్రీను

**సామాన్యుడి అస్త్రం భద్రాచలం:** ఆదివారం నాడు భద్రాచలం వేదికగా లంబాడ సుగాలి బంజారా కులాలను ఎస్టీ జాబితా నుండి తొలగించాలని డిమాండ్ చేస్తూ ఆదివాసి సంఘాలు పిలుపునిచ్చిన "ఆదివాసి ధర్మ యుద్ధం" సభకు ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాల నుండి వేలాది ఆదివాసి ప్రజానీకం తరలిరావడం జరిగిందని ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజ శ్రీను ఈ సందర్భంగా ప్రకటన ద్వారా తెలియజేశారు. ఆదివాసి సంస్కృతి సాంప్రదాయాలతోటి ఆటపాటలతోటి సారపాక నుండి భద్రాచలం సభ వేదిక వరకు భారీ ర్యాలీ నిర్వహించడం జరిగిందని అన్నారు. చట్టబద్ధతలేని లంబాడాలు కొన్ని దశాబ్దాల పాటు అక్రమంగా ఆదివాసి రిజర్వేషన్లను విద్య ఉద్యోగ రాజకీయ ఫలాలను దొడ్డిదారుల్లో దోచుకుంటున్నారని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. రాజకీయ పార్టీలు పాలక ప్రభుత్వాలు ఓటు బ్యాంకు కోసం అటు లంబాడాలను ఎస్టీ రిజర్వేషన్ ఫలాలు కల్పిస్తూ ఇటు ఆదివాసీలను మోసం చేస్తున్నాయని. నాన్ ట్రైబల్స్ అయినటువంటి లంబాడీలు ప్రస్తుతం ఉన్నత వర్గాలుగా చెప్పుకునే అన్ని కులాల కంటే విద్య ఉద్యోగ రాజకీయ వ్యాపార రంగాల్లో



ముందున్నవారిని అటువంటి వారిని తీసుకువచ్చి అమాయక ఆదివాసి జాబితాలో కలపకుండానే కలిపినట్లుగా ప్రభుత్వాలు కుట్రలు చేస్తూ ఆదివాసి రాజ్యాంగ ఫలాలను లంబాడాలకు దోచిపెడుతూ వచ్చాయని ఆయన ఆవేదన వ్యక్తపరిచారు. లంబాడాలకు ఎస్టీ రిజర్వేషన్ వర్తింప చేయకుండా అసలు వాళ్ళు ఎస్టీనే కాదు అని ప్రభుత్వం ప్రకటించే వరకు ఆదివాసులు తమ ఉద్యమాన్ని ఆపరని రాష్ట్ర దేశ రాజధానుల్లో ఇటువంటి ఉద్యమలు ఉధృతం అవుతాయని ఆయన ఈ సందర్భంగా తెలుగు రాష్ట్రాలకు మరియు కేంద్ర ప్రభుత్వానికి హెచ్చరిక జారీ చేశారు. ధర్మ యుద్ధం సభ విజయవంతం చేయడానికి కృషి చేసినటువంటి అన్ని ఆదివాసి సంఘాలకు మరియు తరలివచ్చిన ఆదివాసి సోదర సోదరీమణులకు ఆయన ఆదివాసి సంక్షేమ పరిషత్ తరపున ఉద్యమ అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు ఎమ్మెల్యేలు, మాజీ ప్రజాప్రతినిధులు రావటం హర్షించదగ విషయమని ఆయన అన్నారు. ఆంధ్రప్రదేశ్ నుండి ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు కాకి మధు, ఏలూరు జిల్లా అల్లూరి సీతారామరాజు జిల్లా నుంచి ఆదివాసి సంక్షేమ పరిషత్ కార్యకర్తలు భారీగా తరలి వెళ్ళినట్లు ఆయన ప్రకటన ద్వారా తెలియజేశారు.

## జనగామ పట్టణంలో పండుగ వాతావరణం పరిసర ప్రాంతాలు షాపులలో కళకళలాడుతున్నాయి



**సామాన్యుడి అస్త్రం జనగామ :** జనగామ లో పండుగ వాతావరణం జనగామ జిల్లా పరిసర ప్రాంత ప్రజలందరూ జనగామ పట్టణంలో బట్టల షాపులు నిత్యవసర సరుకులు బస్టాండ్ దగ్గర ఉన్న చిన్న గేట్ నుండి జనం ప్రభంజనంగా రద్దీగా మారిన చిన్న గేట్ నుండి పరిసర ప్రాంతాలు షాపులలో కళకళలాడుతున్నాయి ఈ దసరా మహోత్సవం సందర్భంగా ప్రజలు పెద్ద ఎత్తున షాపింగ్ కు మరియు నిత్యవసర సరుకులకు బారులు తీరారు

## కమ్మదనం లో కనువిందు చేసిన దుర్గమ్మ

దుర్గామాత మండపం మహా అన్నదానం..

అన్న వితరణ దాత శ్రీనివాస్ రెడ్డి శ్వేత దంపతులు..

అమ్మవారి చల్లని దీవెనలు అందరిపై ఉండాలి..



**సామాన్యుడి అస్త్రం షాద్ నగర్ :** ఫరూఖ్ నగర్ మండల పరిధిలో కమ్మదనం గ్రామంలో దసరా శరన్నవరాత్రుల్లో భాగంగా ఏడో రోజు ఆదివారం దుర్గామాత లక్ష్మి దేవి గా అవతారంలో భక్తులకు దర్శనమిచ్చింది. దుర్గామాత రోజుకో అవతారంలో దర్శనం ఇస్తుండడంతో దానికి అనుగుణంగా భక్తులు పూజలు నిర్వహిస్తున్నారు. గ్రామానికి చెందిన శ్రీనివాస్ రెడ్డి శ్వేత దంపతులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. మహా మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించిన శ్రీనివాస్ శ్వేత దంపతులను దుర్గామాత కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. విజయవంతం చేసిన భక్తులకు గ్రామ ప్రజలకు స్వాములకు అందరికీ కమిటీ తరపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు కిరణ్ గౌడ్, మాజీ డిప్యూటీ సర్పంచ్ అమర్నాథ్ రెడ్డి,చెన్నయ్య గౌడ్ గులాబ్ శీను, వెంకటేష్ యాదవ్, కేదారేశ్వర్, భాను గౌడ్, గ్రామ ప్రజలు, భక్తులు,అమ్మవారి మాల భక్తులు, తదితరులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## యువనేత వినూత్న మేనిఫెస్టోతో ప్రజల్లోకి గైకోటి రాజు



**సామాన్యుడి అస్త్రం ఇల్లంతకుంట :** స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ సమీపిస్తున్న నేపథ్యంలో రాజకీయ సమీకరణాలు వేగంగా మారుతున్నాయి. ఈ క్రమంలో ఇల్లందకుంట మండలం శ్రీరాములపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ యువ నేత, యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు గైకోటి రాజు ముందుగానే ప్రజల్లోకి వెళ్లి తన ప్రత్యేక మేనిఫెస్టోను ప్రకటించారు. గైకోటి రాజు కనగర్తి,శ్రీరాములపల్లి ఎంపిటిసి స్థానానికి పోటీ చేస్తూ, తనను ఆశీర్వదించి గెలిపించాలని ప్రజలను కోరారు. గెలిస్తే చేపట్టే అభివృద్ధి కార్యక్రమాలను ఆయన మేనిఫెస్టోలో వివరించారు. ప్రతి పెళ్లి జంటకు బట్టలు అందజేయడం కనగర్తి, శ్రీరాములపల్లి గ్రామాలకు ఉచిత మినీ అంబులెన్స్ సేవలు ఏర్పాటు మరణించిన కుటుంబాలకు 50 కిలోల బియ్యం అందించడం ప్రజలకు అండగా నిలిచి సేవ చేయడమే తన లక్ష్యమని గైకోటి రాజు స్పష్టం చేశారు. ఈసారి యువతకు అవకాశం కల్పించి ఆశీర్వదించాలని ఆయన గ్రామ ప్రజలను కోరారు

## తలకొండపల్లి బీసీ ముద్దుబిడ్డ జెడ్పీటిసి టికెట్ ఆశిస్తున్నా గంగన మోనిరవీందర్ యాదవ్



**-సామాన్యుడి అస్త్రం తలకొండపల్లి :** 2006 నుండి యువ నాయ కుడుగా ఎన్ఎస్యూఐ మండల ప్రెసిడెంట్ గా రాజకీయ జీవితం ప్రారంభం, బాల్యము నుండి క్రియాశీల యువ నాయకుడుగా పార్టీలో పని చేస్తూ మండల యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ గా, కల్వకుర్తి అసెంబ్లీ జనరల్ సెక్రెటరీగా, మండల ఓబీసీ అధ్యక్షుడిగా ప్రస్తుతం రంగారెడ్డి జిల్లా జర్నల్ సెక్రటరీగా పార్టీలో ఎలాంటి కల్మషం లేకుండా అందరికీ సుప్రసిద్ధుడిగా మంచి ప్రావీణ్యాన్ని సంపాదించుకుంటూ పార్టీలో పెద్దలకు విధేయుడుగా పార్టీలో పదవులు ఆశించకుండా నిజాయితీగా పనిచేస్తూ కాంగ్రెస్ పార్టీకి తన జీవితాన్ని అంకితం చేసే విధంగా అనునిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజల సమస్యలు తెలుసుకుంటూ ప్రజలకు కావలసినటువంటి సలహాలు ఇస్తూ పార్టీలో పెద్దలందరినీ వారినీ అనుసరిస్తూ పార్టీ పరంగా తలకొండపల్లి మండల్ స్థాయిలో వయసులో చిన్నవాడైన బరువు బాధ్యతలతో మర్యాద మన్ననలు పొందుతూ.. నాయకత్వ లక్షణాలు కలిగిన వ్యక్తి మంచి నైపుణ్యము వ్యక్తిత్వము మాటకారి మంచి వాగ్దాటి కలిగినటువంటి నాయకుడు కాబట్టి బీసీ వర్గా సామాజిక నాయకుడు అవకాశం రావడం వల్ల జెడ్పిటిసి అభ్యర్థిగా టికెట్ ఆశించడం జరుగుతుంది. పార్టీ అండ దండలు ఆశీర్వాదాలు ఆశీస్సులు ఉండాలని కోరుకుంటూ నాయకుడు తనకి నమ్ముకున్న పార్టీ అవకాశం ఇస్తుందని స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి,మాజీ ఎమ్మెల్యే ఏఐసీసీ ప్రత్యేక ఆహ్వానితులు వంశిచంద్ రెడ్డి ఆశీర్వాదం మెండుగా ఉన్న నాయకుడు,ప్రజల మన్ననలు పొందిన యువనాయకుడికి జడ్పీటీసీ టికెట్ ఇస్తే తలకొండపల్లి మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపే నికాసైన యువనాయకుడు గంగనమోని రవీందర్ యాదవ్

# బీసీలపై రెడ్డి జాగృతి సంస్థ కుట్ర.

**షాద్ నగర్ లో బీసీ జేఏసీ నేతల నిరసన.**




**సామాన్యుడి అస్త్రం షాద్ నగర్ :** స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ జీవో నంబర్ 9 ను ప్రభుత్వం తీసుకొస్తే దాన్ని వ్యతిరేకిస్తూ రెడ్డి జాగృతి సంస్థ హై కోర్టులో బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు తగ్గించాలని వేసిన పిటిషన్ ను వెనక్కి తీసుకోవాలని రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో బీసీ జేఏసీ బహుజన నేతలు ప్లక్ కార్డులు చేతపట్టుకొని రెడ్డి జాగృతి సంస్థ కు వ్యతిరేకంగా నినాదాలు ఈ సందర్భంగా బీసీ జేఏసీ నేతలు మాట్లాడుతూ (ఈడబ్ల్యుసి) కోట పది శాతం విద్య ఉద్యోగాల్లో పెంచినప్పుడు దానిని బీసీలు ఎప్పుడూ కూడా వ్యతిరేకించలేదు కానీ కేవలం స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసిలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటే ఆ నిర్ణయంపై రెడ్డి జాగృతి సంస్థ కోర్టుకు వెళ్ళడంలో అంతర్యం ఏమిటో తెలపాలని అన్నారు వెంటనే ఆ పిటిషన్ ను వెనక్కి తీసుకోవాలని కోరారు అదేవిధంగా బిసిలకు విద్య ఉద్యోగాల్లో రాజకీయాలలో కూడా 42శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు సమాజంలో రెండు వర్గాల మధ్య అలజడి సృష్టించే విధంగా పూనుకుంటున్న రెడ్డి జాగృతి సంస్థ ను పూర్తిగా నిషేధించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ బహుజన నేతలు టీజీ.శ్రీనివాస్ రవీంద్రనాథ్ అర్జునప్ప నర్సింలు గౌడ్ కరుణాకర్ చంద్రశేఖరప్ప వెంకటేష్ శంకర్ శ్రీను నర్సింలు నరేష్ రామలింగం శేఖర్ గౌడ్ వలిగ కృష్ణ బిజిలి సత్యం తదితరులు పాల్గొన్నారు

## ఆడబిడ్డలందరికీ బతుకమ్మ శుభాకాంక్షలు



**సామాన్యుడి అస్త్రం జనగామ :** తంగేడు పూల తులింతలు, గునుగు పువ్వుల గుసగుసలు, చామంతుల చమత్కారాలు, నిత్య మల్లెల పువ్వులతో, మన ఇంటి మారాణుల సంబరాలు, ఈ ప్రకృతి పండుగ శుభ తారుణనా ఆడబిడ్డలందరికీ తరిగొప్పుల మండలం బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ కొండ కుమార్ సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు తెలియజేశారు

# స్వదేశీ వస్తువులను ఉపయోగిద్దాం

**స్వదేశీ ఉత్పత్తులను ప్రోత్సాహిద్దాం**
**అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్**



**సామాన్యుడి అస్త్రం నిజామాబాద్:** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారి 126వ మాన్ కీ బాత్ కార్యక్రమాన్ని సుభాష్ నగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కంఠేశ్వర్ మండల బిజెపి నాయకులతో కలిసి అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ గవీక్షించడం జరిగింది.ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతు ప్రధానమంత్రి నరేంద్రమోదీ గారు జాతీనీ ఉద్దేశించి గొప్ప సందేశంతో పాటు ముఖ్యమైన అంశాలను ప్రస్థావించడం జరిగిందన్నారు.దేశ ప్రజలందరు స్వదేశీ వస్తువులను ఉపయోగిస్తూ స్వదేశీ ఉత్పత్తులను ప్రోత్సహించాలని మాన్ కీ బాత్ వేదికగా ప్రధానమంత్రి దేశ ప్రజలకు పిలుపునివ్వడం జరిగిందన్నారు.కేంద్ర ప్రభుత్వం మేడ్ ఇన్ ఇండియా మేక్ ఇన్ ఇండియా నినాదంతో దేశియా ఉత్పత్తులను ప్రోత్సాహిస్తూ సహకారం అందించడం జరుగుతుంది అన్నారు. భారతీయ మహిళలు తమ నారీ శక్తితో వివిధ రంగాలలో చూపిస్తున్న ప్రతిభను ప్రపంచ దేశాలు ఆదర్శంగా తీసుకునేల ఎదగడం గర్వకారణం అన్నారు. నావి,ఎయిర్, రక్షణ, రంగాలతో పాటు గ్రామీణ స్థాయి మహిళలు సైతం చిన్న, చిన్న కుటీర పరిశ్రమలతో అభివృద్ధిని సాధిస్తున్నారనితెలియజేసారు.రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ ఏర్పడి వంద సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా చేసిన సేవలను ప్రధాని గుర్తు చేయడం జరిగిందని అన్నారు.డా. కేశవ బలిరామ్ హెగ్డేవర్, గురుజీల స్ఫూర్తితో వారి ఆశయాలకు ఆకాంక్షాలకు అనుగుణంగా జాతీయ పునః నిర్మాణమే లక్ష్యంగా స్వయంసేవకులు పని చేయడం జరుగుతుందని అన్నారు. హిందువుల ఆరాధ్య దైవం శ్రీరాముని చరిత్రను ఆయన గొప్పతనాన్ని వాల్మీకి రాసిన రామాయణం సమస్త మానవాళికి ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు. అయోధ్య రామ మందిర పునః నిర్మాణంతో హిందువులు చిరకాల స్వప్నం నెరవేరిందని గుర్తు చేసారు. దేవి నవరాత్రులు, దీపావళి కానుకగా మోదీ గారు దేశ ప్రజలకు గొప్ప బహుమతిగా తగ్గింపులు చేసారని అన్నారు. ఇది పేద, మధ్య తరగతి ప్రజలకు ఊరటను ఇచ్చే విదంగా ఉందని అన్నారు.ప్రముఖ లలిత కళ రంగాలలో పేరు పొందిన వారికి ప్రోత్సాహంగా పద్మశ్రీతో గుర్తింపు ఇవ్వడం జరిగిందన్నారు. ప్రముఖ గాయిని లత మంగేష్ గారికీ నివాళులు అర్పించడం జరిగింది అన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యదర్శి గోపిడి స్రవంతి రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి నాగోల లక్ష్మీనారాయణ, జిల్లా సెక్రెటరీ జ్యోతి గారు, మండల అధ్యక్షులు శక్తి కేంద్ర చార్జిలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బూజునూర్ గ్రామంలో మహా చండి అలంకరణ

## నవరాత్రి ఉత్సవాలు ఘనంగా

**సామాన్యుడి అస్త్రం ఇల్లందకుంట .:** నవరాత్రి ఉత్సవాల లో భాగంగా ఇల్లందకుంట మండలంలోని బూజునూర్ గ్రామంలో ఏడవ రోజు మహా చండి అలంకరణ ఘనంగా జరిగింది. అలంకరించిన అమ్మవారిని గ్రామ ప్రజలు, భక్తులు పెద్ద ఎత్తున దర్శించుకున్నారు. ఈ సందర్భంగా శివరామకృష్ణ భజన మండలి ఆధ్వర్యంలో భద్రకాళి అమ్మవారి ఆలయం వరంగల్ అర్చకులు డింగరి మణికంఠ చార్యులు, కొమ్రరాజు, రాజు ప్రసాద్ శర్మ, దెబ్బట ప్రేమ్ కుమార్ తదితర ఆచార్యులు



సన్నాయి వాయిద్యాల మధ్య మహా చండిహోమం నిర్వహించారు. చండిహోమంలో తెలంగాణ ప్రజల ఆరోగ్యం, సిరిసంపద కోసం ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. అనంతరం భక్తులందరికీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సాయి తేజ, వినయ్, ప్రేమ్, లవన్, సాత్విక్, హేమచందర్, అరవింద్, రవిచంద్ర, వంశీకృష్ణ, వెంకటరామిరెడ్డి, శ్రీనివాస్, రాజు రెడ్డి, కుమార్, మహిపాల్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు

## సింగరేణి లో అక్టోబర్ 3 న దసరా పండుగ సెలవు ప్రకటించాలని డిమాండ్.

**- సెప్టెంబర్ 29 న గనుల పై ధర్నా లను జయప్రదం చేయండి.**
**- ఏఐటియుసి. ఆర్జీ వన్ బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషం పిలుపు.**

**సామాన్యుడి అస్త్రం గోదావరిఖని :** దసరా పండుగ సెలవు ను అక్టోబర్ 3 కు మార్చాలని డిమాండ్ చేస్తూ ఏఐటియుసి ఆర్జీ వన్ బ్రాంచి ఆద్వర్యంలో గనులు, డిపార్ట్మెంట్ ల పై సెప్టెంబర్ 29 న ఉదయం 7 గంటలకు ధర్నా కార్యక్రమం ఏర్పాటు చేయనైనదని, ధర్నా అనంతరం అధికారులకు వినతి పత్రాలు ఇచ్చి కార్మికుల కోరికను యాజమాన్యం దృష్టికి తీసుకెళ్ళి పండుగ సెలవు అక్టోబర్ 3 కు మార్చాలని, కనుక కార్మిక సోదరులు, ఏఐటియుసి ఆర్జీ వన్ బ్రాంచి ఆఫీస్ బేరర్స్, పిట్ కార్యదర్శులు మరియు ముఖ్య కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# తిర్మన్ పల్లి గ్రామ అభివృద్ధికి ప్రత్యేక కృషి చేస్తా

**... రేణుక మాత ఎల్లమ్మ ఆలయ పునర్నిర్మాణానికి కృషి**
**...రూరల్ ఎమ్మెల్యే డా. రేకులపల్లి భూపతి రెడ్డి**






**సామాన్యుడి అస్త్రం నిజామాబాద్:** తిర్మన్ పల్లి గ్రామ అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తానని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతి రెడ్డి అన్నారు. ఆదివారం తిర్మన్ పల్లి గ్రామంలోని రేణుక మాత ఎల్లమ్మ ఆలయ పునర్నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికల సమయంలో అండగా నిలిచిన తిర్మన్ పల్లి గ్రామానికి అభివృద్ధి కార్యక్రమాల్లో ప్రాధాన్యం ఇస్తానని హామీ ఇచ్చారు. బీసీలకు 42% రిజర్వేషన్లను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తోందని, అయితే బీజేపీ, బిఆర్ఎస్ పార్టీలు కుట్రపూరితంగా అడ్డంకులు సృష్టిస్తున్నాయని విమర్శించారు. "జీవో విడుదలైన వెంటనే కొందరు కోర్టుల్లో కేసులు వేసినా, బీసీ రిజర్వేషన్ల హామీని తప్పకుండా అమలు చేస్తాం" అని భూపతి రెడ్డి స్పష్టం చేశారు. అలాగే బీసీ సమాజానికి గౌరవం కల్పించేందుకు మహేష్ కుమార్ గౌడ్‌ను టిపిసిసి అధ్యక్షుడిగా నియమించిందని గుర్తు చేశారు.రాష్ట్రంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు దేశంలోని 15 బీజేపీ పాలిత రాష్ట్రాల్లో కూడా లేవని విమర్శించారు. "ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చడం కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం. ఆలయ పునర్నిర్మాణానికి నా వంతు సహకారం అందిస్తాను" అని భూపతి రెడ్డి హామీ ఇచ్చారు. అనంతరం గౌడ సంఘ సభ్యులు ఎమ్మెల్యేను శాలువాతో సన్మానించారు. పలువురికి ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను కూడా పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఇమ్మడి గోపి ముదిరాజ్, మాజీ ఎంపిటిసి చింతల కిషన్, నల్లవెల్లి సహకార సొసైటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రాజన్న, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు చిన్ రెడ్డి సంతోష్ రెడ్డి, కిసాన్ ఖేత్ అధ్యక్షులు ఎల్ఐసి గంగాధర్, గౌడ సంఘం అధ్యక్షులు రాజా నర్సాగౌడ్, శ్రీనివాస్ గౌడ్, జంగిలి లక్ష్మి, బొక్క గంగాధర్, గోపు గోపాల్, సాదు రవి, గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు, గౌడ కుల సంఘ సభ్యులు, గ్రామానికి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మేడిపల్లి గ్రామంలో హైమాక్స్ లైట్లు ఏర్పాటు చేసిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్

**- ధన్యవాదాలు తెలిపిన మడిపెల్లి మల్లేష్**



**సామాన్యుడి అస్త్రం గోదావరిఖని :** రామగుండం కార్పొరేషన్ పరిధిలోని ఒకటోవ డివిజన్ మేడిపల్లి గ్రామంలో ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ఆదేశాల మేరకు ఆదివారం రోజున మేడిపల్లి గ్రామంలోని హనుమాన్ గుడి వద్ద ఐమాక్స్ లైట్లు ఏర్పాటు చేయడం జరిగిందని డివిజన్ అధ్యక్షులు మడిపెల్లి మల్లేష్ తెలిపారు అనంతరం మడిపెల్లి మల్లేష్ మాట్లాడుతూ 100 సంవత్సరాల చరిత్ర గల మేడిపల్లి గ్రామంలో గత పాలకుల నిర్లక్ష్యంతో అభివృద్ధికి నోచుకోలేక కనీసం వీధిలైట్లు లేక గ్రామ ప్రజలు ఇబ్బంది పడుతుండగా మేడిపల్లి గ్రామం ప్రజల యొక్క పరిస్థితిని ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ అన్నగారికి తెలిపిన వెంటనే స్పందించన ఎమ్మెల్యే రామగుండం కార్పొరేషన్ ఇంచార్జి కమిషనర్ అరుణ కి లెటర్ రాసి బతుకమ్మ రోజున మేడిపల్లి మహిళా సోదరీమణులు హైమాక్స్ లైట్ల వెలుగుల్లో ఆనందంగా బతుకమ్మ ఆడుకోవడం కోసం ఐమాక్స్ లైట్లు ఏర్పాటు చేయాలని లేఖ ద్వారా కమిషనర్ కు తెలుపడంతో రామగుండం కార్పొరేషన్ ఇన్చార్జి కమిషనర్ యుద్ధ ప్రాతికరంగా పనులు జరిపించి మేడిపల్లి గ్రామంలో ఐమాక్స్ లైట్లు ఏర్పాటు చేయడం జరిగిందని మల్లేష్ తెలిపార

# బతుకమ్మ ఘాట్ ను పరిశీలించిన ఎమ్మెల్యే ధన్ పాల్



**సామాన్యుడి అస్త్రం నిజామాబాద్:** సద్దుల బతుకమ్మ సందర్భంగా నగరంలో ఉన్న బొడ్డెమ్మ చెరువు వద్ద బతుకమ్మ ఘాట్ ను అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ మున్సిపల్ కమీషనర్ దిలీప్ కుమార్ తో కలిసి పరిశీలించారు.ఈ సందర్బంగా ఎమ్మెల్యే ధన్ పాల్ మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతిలో బతుకమ్మ పండుగకు విశేష స్థానం ఉందన్నారు. తొమ్మిది రోజుల పాటు తీరొక్క పూలతో బతుకమ్మను పేర్చి మహిళలు ప్రకృతిని పార్వతి దేవిగా పూజిస్తూ ఆనందోత్సవాల మధ్య ఆఖరి రోజున సద్దుల బతుకమ్మగా నిమజ్జనం చేయడం అనవయితీగా వస్తుందని అన్నారు. సద్దుల బతుకమ్మ పండుగను పురస్కరించుకుని ఇందూర్ నగరంలో మహిళలు పెద్ద సంఖ్యలో హాజరయ్యే నేపథ్యంలో, ఘాట్ వద్ద పరిశుభ్రత, కాంతివంతమైన విద్యుత్ వెలుగులు ,త్రాగునిరు మరియు ఇతర మౌలిక సదుపాయాలపై ప్రత్యేక దృష్టి సారించాలని ఎమ్మెల్యే మున్సిపల్ అధికారులను ఆదేశించారు.బతుకమ్మ నిమజ్జనం సమయంలో చిన్న పిల్లల పట్ల తల్లితండ్రులు జాగ్రత్త వహించాలని అన్నారు.ఈ పండుగను ప్రజలంతా ఆనందంగా, భద్రతగా జరుపుకోవాలని సూచిస్తూ, అవసరమైన అన్ని ఏర్పాట్లను సమయానుకూలంగా పూర్తిచేయాలని సంబంధిత శాఖలను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డి ఈ సుదర్శన్ రెడ్డి, ఏ ఈ ఇనాయత్ అలీ,మున్సిపల్ సిబ్బంది తాజా మాజీ కార్పొరేటర్లు ఇల్లేందుల మమతా, ప్రభాకర్, వెల్డింగ్ నారాయణ , బీజేపీ నాయకులు చిరంజీవి, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్లు నాణ్యత పైన విజిలెన్స్ ఎంక్వయిరీ చేయండి

**బీజేపీ పార్టీ ప్రధాన కార్యదర్శి బొజ్జిరెడ్డి**





**సామాన్యుడు అస్త్రం గంగవరం:** గంగవరం మండలం లో నెల్లిపూడి. కొత్తడ. చిన్న గర్లపాడు . పెద్ద గార్లపాడు. 2023. 2024 లో వేసిన సీసీ రోడ్ నాణ్యత కరువు అయిందిని బీజేపీ పార్టీ ప్రధాన కార్యదర్శి బొజ్జిరెడ్డి అన్నారు. ఆయన మాటలాడుతు ఎస్టిమేషన్ కాపీలో ఉన్న విధంగా కాకుండా నాసిరకం మెటీరియల్ సిమెంటు కంకర కాలువ ఇసుకతో వేరమట్టితో రోడ్డులు వేయడం జరిగిందిని అన్నారు.ఈ నాణ్యత పైన పూర్తి స్థాయిలో విజిలెన్స్ ఎంక్వయిరీ చేసిన తర్వాత బిల్లు లు చెల్లించాలని బీజేపీ పార్టీ ప్రధాన కార్యదర్శి బొజ్జి రెడ్డి పత్రిక ముఖంగా కోరారు...

# బ్రహ్మణకాలనీలో చోరి కేసు చేదించిన పోలీసులు







**... చోరీకి పాల్పడింది పాత నేరస్తులే**

**. . . వివరాలు వెల్లడించిన సీపీ సాయిచైతన్య**

**సామాన్యుడి అస్త్రం నిజామాబాద్:** నిజామాబాద్ నగరంలోని ఐదో టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో బ్రాహ్మణ కాలనీలో జరిగిన భారీ చోరీ కేసును పోలీసులు ఐదు రోజుల్లోనే చేధించారు. పక్క ప్రణాళికతో పక్క కాలనీలో నివాసముండే పాత నేరస్తులే చోరీకి పాల్పడినట్టు పోలీసులు గుర్తించారు. ఇద్దరు పాత నేరస్తులను అరెస్టు చేయగా సూత్రధారితోపాటు మరో ఇద్దరి పరారీలో ఉన్నారు. జల్సాల కోసం అలవాటు పడిన పాత నేరస్తులు చోరీ చేశారని ఆదివారం నిజామాబాద్ పోలీస్ కమిషనర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సీపీ సాయి చైతన్య తెలిపారు. సాయి చైతన్య తెలిపిన వివరాల ప్రకారం బ్రాహ్మణ కాలనీకి చెందిన పురోహితుడు వేలేటి పవన్ శర్మ ఈనెల 23న కుటుంబ సమేతంగా దుర్గా పూజ కోసం ఇంటికి తాళం వేసి వెళ్లాడు. గంటల వ్యవధిలో పూజ ముగించుకొని ఇంటికి వచ్చిన పవన్ శర్మ ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు వచ్చి తన ఇంటి తాళాలు పగలగొట్టి పడక గదిలో ఉన్న బీరువా లాకర్ బద్దలు కొట్టి దాదాపు 30 తులాల బంగారం, 25 తులాల వెండి,రూ. 30,000 దొంగిలించారని ఐదో టౌన్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. నిజామాబాద్ నార్త్ సీఐ శ్రీనివాస్ ఆధ్వర్యంలో స్థానిక ఎస్సై గంగాధర్ తో కలిసి కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టారు. నాగారం దొడ్డి కొమురయ్య కాలనీ చెందిన షేక్ సల్మాన్ అలియాస్ సోను మరాటి ఆకాష్ లను ఆదివారం ఉదయం డబుల్ బెడ్ రూమ్ వద్ద అరెస్టు చేసినట్టు సీపీ తెలిపారు. వారిద్దరు ఇచ్చిన సమాచారం మేరకు నాగారం దొడ్డి కొమురయ్య కాలనీకి కాలనీకి చెందిన పాత నేరస్తుడు షేక్ సాదక్,వినోద్ చౌహాన్, ముక్తే సాయినాథ్, షేక్ సల్మాన్ ఆలియాస్ సోనూ, ఆకాశ్ లు ఐదుగురు ఒక ముఠాగా ఏర్పడి వారి జల్సాలకు డబ్బులు సరిపోక దొంగతనాలు చేయడమే ప్రవృత్తిగా చేసుకున్నారు. ఇందులో ఏ1 షేక్ సాదక్ ముఠాకు లీడర్ గా ఉంటూ ముఠాని నడిపిస్తున్నారు. ఏ1 షేక్ సాదక్ మీద గతంలో దొంగతనము, గంజా కేసులు ఉన్నాయి. ఎ 2 వినోద్ చౌహాన్, ఏ3 ముక్తే సాయినాథ్ ఇంతకుముందు కూడా వివిధ దొంగతనాల కేసులలో ఉన్నారు.ఈ నెల 23న ఐదుగురు కలిసి ఆటోలో బ్రహణ కాలనీలో తాళం వేసిన ఇళ్లను రెక్కి చేసి, దొంగతనం చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. అదే క్రమంలో పవన్ శర్మతన ఇంటికి తాళం వేసి దుర్గమత పూజకు వెళ్లారు. ఈకేసు చేధనకు నిజామాబాద్ ఏసీపీ రాజా వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో రెండు టీంలు ఏర్పాటు చేశారు. ఈ కేసులో నిందితులు గా ఉన్న షేక్ సల్మాన్ ఆలియాస్ సోనూ, మరాటి ఆకాశ ల ను పట్టుకున్నారు. నిందితులను పట్టుకున్న పోలీసు సిబ్బందిని సీపీ పి. సాయి చైతన్య అభినందించారు.

# ఏండ్లు గడుస్తున్న అభివృద్ధికి నోచుకోని చిటకోడూరు బ్రిడ్జి నిర్మాణం





**సామాన్యుడి అస్త్రం జనగామ :** ఏండ్లు గడుస్తున్న అభివృద్ధికి నోచుకోని చిటకోడూరు బ్రిడ్జి నిర్మాణం గత మూడు సంవత్సరాల క్రితం వరదల కారణంగా జనగామ పరిసర ప్రాంతం జనగామ జనగామకు కుత వీటు దూరంలోత దూరంలో గానుగపహాడ్ రోడ్డు, చిటకోడూరు బ్రిడ్జిలు ధ్వంసం అయిన కానీ అధికారులు గానీ ప్రజా ప్రతినిధులు గాని పట్టించుకోకుండా ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు అని ఆదివారం రోజు తెలంగాణ రాజ్యాధికార పార్టీ జిల్లా నాయకులు చెరుకూరి మౌనిక యాదవ్ చితకోడూరు బ్రిడ్జి వద్ద మీడియా ముఖంగా మాట్లాడుతూ ఇప్పటివరకు ఎలాంటి పరిష్కార మార్గాలు ఆలోచించకుండా ఈ మార్గం నుండి కనీసం రోజువారిగా 10 గ్రామాలకు రాకపోకలు జరుగుతుంటాయి ప్రతి నిత్యవసరాలు జనగామ కు ప్రతినిత్యం అవసరాలకు హాస్పటల్ ఎమర్జెన్సీ పరిస్థితిలకు అంతేకాకుండా ఈ చిన్న అవసరానికైనా రైతులకు గాని విద్యార్థులకు గాని ప్రతిరోజు జనగామ జనగామ పట్టణానికి వెళ్లాల్సిందే నిత్యం అవసరాల కోసం నడవాల్సిన దారి ఇట్లాంటి దారిని అధికారులు ప్రజాప్రతినిధులు పట్టించుకోకుండా ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతూ పాలయాపన చేస్తూ చూస్తున్నారు కానీ మేము ఇక్కడ ప్రాంత ప్రజలుగా మేము డిమాండ్ చేసేది ఒకటే బ్రిడ్జి నిర్మాణం పూర్తి చేసే వరకు మా ప్రాంతానికి అధికారులు కానీ ప్రజాప్రతిని ఓట్ల కోసం కూడా మా ప్రాంతానికి రావద్దని మేము డిమాండ్ చేస్తా ఉన్నాం. ఇట్లాంటి ప్రాణా నష్టం జరిగినా కూడా మీరే బాధ్యత వహించాల్సి వస్తుందని ఈ సందర్భంగా హెచ్చరిస్తా ఉన్నాం ఈరోజు శాశ్వత పరిష్కారంగా ఈ రెండు బ్రిడ్జిలు నిర్మించాలని స్థానిక ప్రజలు ఎన్నోసార్లు ప్రజా ప్రతినిధులకు, అధికారులకు వినతులు సమర్పించారు. బ్రిడ్జి సాధన సమితి ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు, ఆందోళనలు నిర్వహించబడినప్పటికీ ఇప్పటి వరకు ఎటువంటి ఫలితమూ రాలేదు. అంతేకాకుండా తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శ్రీ తీన్మార్ మల్లన్న ఈ సమస్యను పదేపదే శాసన మండలిలో ప్రస్తావించినప్పటికీ ప్రభుత్వం నుంచి ఎటువంటి చర్యలు తీసుకోలేదు ఈ సందర్భంగా ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వం, అధికారులు ఇకనైనా వెంటనే స్పందించి బ్రిడ్జిల నిర్మాణం చేపట్టి ప్రజలకు శాశ్వత పరిష్కారం కల్పించాలి తెలంగాణ రాజ్యాధికార పార్టీ నాయకులు చెరుకూరి మౌనిక యాదవ్ బ్రిడ్జి నిర్మాణ సాధన సమితి అధ్యక్షులు యాసరపు కరుణాకర్ తదితరులు డిమాండ్

# సుత్తిగూడ, బెరిగూడలో ఎస్పీ అమిత్ బర్దర్ పర్యటనమాదక ద్రవ్యాలపై జీరో టాలరెన్స్ ఎస్పీ యువతకుఎస్పీ సందేశం

**సామాన్యుడి అస్త్రం అల్లూరి జిల్లా:** : అల్లూరి జిల్లా లో ముంచనిగట్ మండలం లో పలు ప్రాంతాల్లో అల్లూరి సీతారామరాజు జిల్లా ఎస్ పి, అమిత్ బర్దార్ సందర్శించారు.ఈ సందర్భంగా యువత కు విద్య, ఉపాధి మార్గాన్ని ఎంచుకోండికాఫీ, మిరియాలు, ఆపిల్ సాగుతో లాభదాయక భవిష్యత్తుమావోయిస్టులకు దూరంగా ఉండండి పోలీస్ శాఖ అల్లూరి సీతారామ రాజు జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ అమిత్ బర్దర్, ఐపీఎస్, నేడు ముంచంగిపుట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని లక్ష్మీపురం పంచాయతీ ప్రాంతంలోని సుత్తిగూడ, బెరిగూడ గ్రామాలను సందర్శించారు.గ్రామస్తులతో సమావేశమై, మాదక ద్రవ్యాల వ్యసనం మరియు అక్రమ వాడకం ప్రమాదాలపై విశ్రాంత చర్చలు జరిపారు. ఈ సందర్భంగా, జిల్లాలో పోలీస్ శాఖ పాటిస్తున్న 'జీరో టాలరెన్స్' విధానంను ఆయన స్పష్టంగా వివరించి, గంజాయి మరియు ఇతర మాదక పదార్థాల తయారీ, కొనుగోలు, విక్రయం, వినియోగంపై కఠిన చర్యలు కొనసాగుతాయని హెచ్చరించారు.యువతను ఉద్దేశించి ఎస్పీ అమిత్ బర్దర్ మాట్లాడుతూ, "మీరు గంజాతో సంబంధం పెట్టుకోవద్దు. చదువులో ముందుకు సాగి, భవిష్యత్తు నిర్మించుకోండి. మా వంతు సహాయం పోలీస్ శాఖ అందిస్తుంది" అని అన్నారు. విద్య, ఉపాధి లక్ష్యాలతో ముందుకు సాగేందుకు పోలీస్ విభాగం ఎల్లప్పుడూ మద్దతు ఇస్తుందని హామీ ఇచ్చారు.అదే విధంగా, మాదక ద్రవ్యాలపై ఆధారపడక, ప్రాంత భౌగోళిక పరిస్థితులకు అనుకూలమైన కాఫీ, మిరియాలు, ఆపిల్ పంటలను సాగు చేసి లాభం పొందవచ్చని సూచించారు. రైతులకు ప్రభుత్వం, పోలీస్ శాఖ తరఫున మార్గదర్శకత్వం, సహాయం ఇవ్వబడుతుందని తెలిపారు.యువతను మరింత జాగ్రత్తగా ఉండమని సూచించిన ఎస్పీ అమిత్ బర్దర్, "మావోయిస్టులకు ఎలాంటి సహకారం చేయకూడదు, దూరంగా ఉండాలి. ఆసక్తిగల యువకులకు ప్రైవేట్ సెక్టార్‌లో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తాం" అని స్పష్టం చేశారు.గ్రామస్తులు ఈ సందర్భంలో తాగునీటి సమస్య, ముంచంగి పుట్ బుంగపుట్ మార్గంలో ఆర్టీసీ బస్సు సౌకర్యం



కల్పించాలని కోరారు. ప్రజల అభ్యర్థనలను సంబంధిత అధికారులతో చర్చించి అవసరమైన చర్యలు తీసుకోవాలని ఎస్పీ హామీ ఇచ్చారు.గ్రామస్తులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని తమ సమస్యలను నేరుగా పోలీస్ అధికారుల ముందు ఉంచారు. కార్యక్రమం ద్వారా ప్రజలుపోలీస్ మధ్య విశ్వాసం, అవగాహన మరింత బలపడింది.

## బాలాజీ నగర్ రేణుక ఎల్లమ్మ తల్లి శ్రీ మహాచండీ దేవి రూపంలో దర్శనం



**సామాన్యుడి అస్త్రం జనగామ :** బాలాజీ నగర్ శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయంలో దసరా శరన్నవరాత్రి మహోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఆదివారం ఏడవ రోజు అమ్మవారు శ్రీ మహా చండి దేవి రూపంలో దర్శనమిచ్చారు. ప్రతిరోజు ఉదయం సాయంత్రం భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. శక్తి స్వరూపిణి అయిన దేవిని ఈ పూజలో స్మరిస్తూ కొలవడం ద్వారా ఆరోగ్యంతో పాటు, సంపద, ధనం, శాంతి,కీర్తిని పొందుతారని భావిస్తారు. అమ్మవారిని ఎరుపు రంగు చీరతో, లడ్డు నైవేద్యంతో మంగళహారతుల,పాటలతో, భజనలతో, తన్మయత్వం చెందుతూ అలరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి మారుపాక శాంప్రసాద్, దూడల శోభారాణి, లోనె మంజుల,దూడల నిషిత, మాదారపు కల్పన,కొలనుపాక సునీత, మినులాపురం శోభా,వాణి, ఎనగందుల రేణుక, బండోజు సరళ, అఖిల,జ్ఞానమ్మ తదితరులు పాల్గొన్నారు.


## రేణుక ఎల్లమ్మ తల్లి గుడి నిర్మాణం పూర్తయింది సందర్భంగా గ్రామస్తులు గుడి వద్ద పూజా కార్యక్రమాలు నిర్వహించారు





**సామాన్యుడి అస్త్రం జనగామ :** రేణుక ఎల్లమ్మ తల్లి గుడి నిర్మాణం పూర్తయింది జనగామ మండల చిటకోడూరు గ్రామంలో గుడి నిర్మాణదాత దీపక్ రెడ్డి ఆధ్వర్యంలో గుడి పూర్తయి సంవత్సరకాలం గడుస్తున్న సందర్భంగా ఈ సందర్భంగా గుడి నిర్మాణదాత దీపక్ రెడ్డి మాట్లాడుతూ ఈ అవకాశం తల్లి మరియు కల్పించడం పట్ల ఎంతో సంతోషం ఆనందంగా దాయకంగా ఉందని ఆయనే అన్నారు ఇలాంటి అవకాశం మా తల్లి నాకు కల్పించి చల్లని దీవెనలు అందరిని చల్లగా చూడాలని కోరుకున్నారు పరిధిలోని గ్రామంలో రేణుక ఎల్లమ్మ తల్లి గుడి నిర్మాణం విజయవంతంగా పూర్తయింది. గ్రామస్తులు, కాలనీవాసులు ఎంతో ఉత్సాహంతో, భక్తి శ్రద్ధలతో కలిసి గుడి నిర్మాణాన్ని పూర్తి చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు గుడి వద్ద పూజా కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు కొబ్బరికాయలు, కోళ్లు సమర్పించి, మొక్కలు చెల్లించి అమ్మవారిని ఆరాధించారు. పూలతో పూజలు చేసి, అమ్మవారి దీవెనలు పొందాలని గ్రామస్థులు కోరుకున్నారు. గుడి నిర్మాణం పూర్తి కావడంతో గ్రామం మొత్తంలో ఆనందోత్సాహాలు నెలకొన్నాయి. భక్తులు పెద్ద ఎత్తున హాజరై అమ్మవారి దివ్య దర్శనం చేసుకొని చల్లగా దీవెనలు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు కుల పెద్దలు మహిళలు భక్తులు తదితరులు పాల్గొన్నారు

## పంచాయతీ సెక్రటరీ ,ఎక్సయిజ్ ఎస్ఐ పోస్టు కి ఎంపిక



**సామాన్యుడి అస్త్రం జమ్మికుంట :** ఆదివారం వెల్లడించిన గ్రూప్.2 ఫలితాలలో జమ్మికుంట మండల పరిధిలోని శాయంపేట పంచాయతీ సెక్రటరీ గా విధులు నిర్వహిస్తున్న మొగిలిచర్ల కిషోర్ ఎక్సయిజ్ ఎస్ఐ పోస్టు కి ఎంపికయ్యారు గతం లో పోలీస్ కానిస్టేబుల్ గా పని చేశారు.కష్టపడి చదివి విజయం సాధించినందుకు చాలా సంతోషంగా ఉంది అని అన్నారు నాకు సహకరించిన తన కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు.మనిషి జీవితంలో ఎన్నో ఒడిదుడుకులు ఉన్నప్పటికీ వాటిని అధిగమించి ముందుకు సాగాలని ఆకాంక్షించారు.

## దుర్గామాత నవరాత్రి ఉత్సవాలు

**కాంగ్రెస్ సీనియర్ నాయకులు గోపాల్ ముదిరాజ్**

**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి :** చంపాపేట్ డివిజన్ లోని మాధవ నగర్ కాలనీ లో దేవీ నవరాత్రుల సందర్భంగా జై భవాని ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏడవ రోజు పూజా కార్యక్రమంలో చంపాపేట్ డివిజన్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు గోపాల్ ముదిరాజ్ మరియు అమల దం పతుల ఆధ్వర్యంలో పూజలు నిర్వహిం చినారు ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ ఈ నవరాత్రి ఉత్సవాలలో అమ్మవారి ఆశీస్సులు అందరిపై ఉండాలని పాడి పంటలు సమృద్ధిగా పండాలని దేశం రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని అన్నారు ఈ యొక్క కార్యక్రమంలో తుమ్మలూరు మాజీ సర్పంచ్ మద్ది సురేఖ అమలా ముదిరాజ్ పద్మమ్మ మరియు కార్తీక్ ముదిరాజ్ దీపక్ ముదిరాజ్ చైతన్య రెడ్డి సాయి రెడ్డి కిరణ్ యాదవ్ రంజిత్ గుప్తా అర్జున్ భావేష్ కుమార్ గోలు వంశీ మొదలగువారు పాల్గొని పూజలు నిర్వహించినారు

## శక్తి ఆరాధన ద్వారా భయం తొలగుతుంది... అమ్మవారి ఆరాధనతో ధైర్యం పెరుగుతుంది : బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

**కుత్బుల్లాపూర్ :** కొంపల్లి మున్సిపాలిటీ పరిధి సాయి కృపా అపార్ట్మెంట్ లో ఏర్పాటుచేసిన దుర్గామాత నవరాత్రి వేడుకల కార్యక్రమానికి బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....శక్తి ఆరాధన ద్వారా భయం తొలగుతుంది... అమ్మవారి ఆరాధనతో ధైర్యం పెరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ సన్న శ్రీశైలం యాదవ్, మాజీ కౌన్సిలర్ పూజారి వసంత లక్ష్మణ్ గౌడ్, వెంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్, నాయకులు ఎండీ.ఖాదర్ (షన్ను భాయ్), భూలక్ష్మణ్, కిట్టు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలోకి భారీ చేరికలు

**కుత్బుల్లాపూర్ :** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి మరియు సంక్షేమ పథకాలకు ఆకర్షితులై దుండిగల్ మున్సిపాలిటీ బౌరంపేట్ (జన్నారం) బి ఆర్ ఎస్ 19 వార్డ్ ప్రెసిడెంట్ సోమరాజు మరియు బీజేపీ పార్టీ నుండి సుమారు 100 మంది కార్యకర్తలు ఎస్సీ సెల్ కన్వీనర్ సాల్మన్ రాజు, బాలరాజ్, కమలమ్మ, వెంకటష్,

# మా లక్ష్యం ఇదే..

-మొదటిపేజీ తరువాయి

అందువల్లే హైటెక్ సిటీ, శంషాబాద్ ఎయిర్‌పోర్టు, ఓఆర్ఆర్ వచ్చాయని గుర్తుచేశారు. గతం నుంచి భవిష్యత్‌కు పునాదులు వేసుకోవాలని సూచించారు. ఓ మంచి ఆలోచనతో ఈ అభివృద్ధి కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని చెప్పుకొచ్చారు. ఇంకెన్నాళ్లు విదేశాల గురించి మాట్లాడుకుంటాం..? అని ప్రశ్నించారు. పదేళ్ల సమయం ఇవ్వండి.. న్యూయార్క్‌ను మరిపించే నగరం కడతానని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

**నిజాం కాలంలో సికింద్రాబాద్ అభివృద్ధి**

'మంచి సంకల్పంతో తలపెట్టిన ఈ భారత్ ఫ్యూచర్ సిటీ ప్రారంభోత్సవానికి వరుణదేవుడు కూడా సహకరించాడు. ఆనాడు కులీకుతుబ్ షా హైదరాబాద్ నగరానికి అంకురార్పణ చేశారు. నిజాం కాలంలో సికింద్రాబాద్‌ను అభివృద్ధి చేశారు. ఆ తర్వాత ఉమ్మడి రాష్ట్రంలో సైబరాబాద్, సిలికాన్ వ్యాలీ అభివృద్ధి జరిగింది. గతం నుంచి మనం నేర్చుకోవలసింది ఎంతో ఉంది. మన భవిష్యత్ తరాల కోసం ఫ్యూచర్ సిటీని నిర్మించుకోవాల్సిన అవసరం ఉంది. ప్రపంచ నగరాలు భారత్ ఫ్యూచర్ సిటీ గురించి చర్చించుకునేలా నగరాన్ని అభివృద్ధి చేసుకుందాం. ఒక గొప్ప నగరాన్ని నిర్మించడానికి ఉండాల్సిన అర్హతలన్నీ భారత్ ఫ్యూచర్ సిటీకి ఉన్నాయి. దక్షిణ భారతదేశంలో పోర్టు లేని రాష్ట్రం తెలంగాణ ఒక్కటే. ఫ్యూచర్ సిటీ నుంచి మచిలీపట్నం గ్రీన్ ఫీల్డ్ హైవేలో డ్రై పోర్ట్ ఏర్పాటు చేసుకోబోతున్నాం. ఫ్యూచర్ సిటీ నుంచి అమరావతి వరకు బుల్లెట్ ట్రైన్ ఏర్పాటు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం అంగీకరించింది. ఫ్యూచర్ సిటీలో అండర్ గ్రౌండ్ విద్యుత్ లైన్ ఏర్పాటు చేయబోతున్నాం' అని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. గత అనుభవాలు పునాది కావాలి. భూముల విలువ నాకు తెలుసు. నేను ఎవరికీ అన్యాయం చేయను. చిన్న చిన్న సమస్యలుంటే పరిష్కరించుకుందాం. ఫ్యూచర్ సిటీకి స్థానికులు సహకరించాలి. ఇంకెన్నాళ్లు న్యూయార్క్,



టోక్యో నగరాలంటూ మాట్లాడుకుందాం. ఎందుకు మనమే ఫ్యూచర్ సిటీ నిర్మించుకోవద్దు. నాకు పదేళ్లు అవకాశం ఇవ్వండి. న్యూయార్క్‌లో ఉన్నవాళ్లు కూడా ఫ్యూచర్ సిటీకి వచ్చేలా చేస్తాం. బుల్లెట్ రైలు వచ్చేలా కేంద్రాన్ని ఒప్పించాం. ఫ్యూచర్ సిటీ మన కోసం కాదు.. భవిష్యత్తు తరాల కోసం అని సీఎం రేవంత్ అన్నారు.

**మా లక్ష్యం ఇదే..**

'రాబోయే పదేళ్లలో ప్రపంచంలో ఉండే ఫార్చ్యూన్ 500 కంపెనీలు ఈ భారత్ ఫ్యూచర్ సిటీలో ఉండాలన్నదే మా లక్ష్యం. ఫ్యూచర్ సిటీని ఒక గొప్ప నగరంగా తీర్చిదిద్దడానికి ప్రభుత్వం ప్రణాళికలు వేస్తోంది. ఇందుకు మీ అందరి సహకారం ఉండాలి.. చిన్న చిన్న సమస్యలు ఉంటే పరిష్కరించుకుందాం. ప్రభుత్వం ఉదారంగా మిమ్మల్ని ఆదుకునేందుకు సిద్ధంగా ఉంది. నేను కూర్చుని మీ సమస్యలను పరిష్కరించేందుకు సిద్ధంగా ఉన్నా. రాజకీయ పార్టీల ఉచ్చులో పడి కోర్టులకు వెళ్లి నష్టపోవద్దు. తక్షణమే మీ సమస్యలను పరిష్కరించాలని మా అధికారులను ఆదేశిస్తున్నాను. అందరికీ న్యాయం చేయాలనేదే మా ప్రయత్నం. డిసెంబర్‌లో ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ భవనం, స్కిల్ యూనివర్సిటీని పూర్తి చేస్తాం. అప్పుడు నెలకు మూడుసార్లు ఇక్కడికే వచ్చి ఇక్కడి నుంచి కార్యకలాపాలు నిర్వహిస్తాం. ప్రపంచంలో ఎవరూ ఇక్కడ పెట్టుబడులు పెట్టేందుకు వచ్చినా ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ కార్యాలయంలోనే కూర్చుని మాట్లాడుతా. ప్రపంచాన్ని ఇక్కడికే రప్పిస్తా. సింగరేణి కార్పొరేట్ ఆఫీస్ నిర్మాణానికి ఇక్కడ పది ఎకరాలు కేటాయించాలని మల్లు భట్టి విక్రమార్క, శ్రీధర్ బాబుకు సూచన చేస్తున్నాను. 2026 డిసెంబర్‌లోగా ఆ కార్యాలయ నిర్మాణం పూర్తిచేసుకునేలా చూడాలి' అని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. ఫ్యూచర్ సిటీ నుంచి బందరుపోర్ట్ వరకు అమరావతి మీదుగా కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించి సీఎం రోడ్డు మంజూరు చేయించారు. ఫ్యూచర్ సిటీ నుంచి బెంగళూరు వరకు రోడ్డు నిర్మాణం చేయనున్నాం. ప్రపంచంలో ఎక్కడా లేనటువంటి అభివృద్ధి పనులు ఫ్యూచర్ సిటీ లో జరగనున్నాయి. భవిష్యత్ లో ఫ్యూచర్ సిటీ ప్రపంచానికి తలమానికం కానుంది. రేవంత్ రెడ్డి సంకల్పం త్వరితగతిన పూర్తికావాలని కోరుకుంటున్నా అని అన్నారు. మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. ఫ్యూచర్ సిటీ డెవలప్ మెంట్ అథారిటీ ప్రధాన కార్యాలయానికి శంకుస్థాపన చేసుకున్నాం. ప్రణాళిక బద్దమైన నగరంగా చండీఘడ్ నిర్మించారు. అదే తరహాలో ఫ్యూచర్ సిటీ నిర్మాణం చేస్తున్నాం. వాణిజ్యం, వ్యాపారం చేసే వారికి అనుకూలంగా అన్ని మౌలిక వసతులు కల్పిస్తున్నాం. స్పోర్ట్స్ క్యాపిటల్ చేసే విధంగా క్రీడా విశ్వవిద్యాలయం అందేలా చర్యలు చేపడతాం. జీరో పోల్యూటెడ్ ప్రాంతంగా అభివృద్ధి చేస్తాం. భారత్ ఫ్యూచర్ సిటీ గా రూపుదిద్దడానికి స్థానికులు భాగస్వాములు కావాలని కోరుతున్నా అని ప్రసం గించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు శ్రీధర్ బాబు, అడ్లూరి లక్ష్మణ్, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ చైర్మన్లు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# మళ్లీ సస్పెన్స్!




-మొదటిపేజీ తరువాయి

సైతం ఎన్నికల నిర్వహణకు ఉవ్విళ్లూరుతోంది. ఏ క్షణంలోనైనా ఎన్నికలకు నోటిఫికేషన్ వస్తుందన్న సంకేతాలిస్తోంది. ఇలా లోకల్ వార్‌పై రోజుకో అప్‌డేట్ వస్తుండగా ఉన్నట్టుండి బిగ్ ట్విస్ట్ వచ్చి పడింది. ప్రభుత్వ జీవోను సవాల్ చేస్తూ వేసిన పిటిషన్‌పై హైకోర్టు స్పందించిన తీరు చర్చనీయాంశమైంది. గవర్నర్ దగ్గర బిల్లు పెండింగ్‌లో ఉన్నప్పుడు జీవో ఎలా ఇస్తారు..? 50 శాతానికి మించి రిజర్వేషన్లు ఉండకూడదన్న విషయం తెలియదా..? అంటూ స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కేటాయిస్తూ జారీ చేసిన జీవోను హైకోర్టులో మరోసారి సవాల్ చేశారు రెడ్డి జాగృతి మాధవరెడ్డి. జీవోను రద్దు చేయాల్సిందేనంటూ ఆయన తరుపు లాయర్ వాదనలు వాదించారు. గతంలో సుప్రీంకోర్టు ఇచ్చిన మూడు తీర్పులనూ హైకోర్టులో ప్రస్తావించారు. ఇటు ప్రభుత్వ తరుపున వాదనలు వినిపించిన అడ్వకేట్ జనరల్.. బీసీలకు న్యాయం చేసేందుకే జీవో ఇచ్చామని కోర్టుకు తెలిపారు. రిజర్వేషన్లపై గతంలో పలు కోర్టుల నిర్ణయాలను హైకోర్టులో ప్రస్తావించారు. వెకేషన్ బెంచ్ కాకుండా రెగ్యులర్ బెంచ్‌లో విచారించాలని కోర్టును కోరారు ఏజీ. సెప్టెంబర్ 30లోపు ఎన్నికలు నిర్వహించాలని కోర్టు ఆదేశించిందన్న విషయాన్ని లేవనెత్తారు. ఇక ఇరువర్గాల వాదనలు విన్న హైకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. గవర్నర్ దగ్గర బిల్లు ఉన్నప్పుడు జీవో ఇవ్వడం సరికాదంది. అవసరమైతే మరో 2, 3నెలల సమయం కోరుతూ అఫిడవిట్ వేసుకోవాలని సలహా ఇచ్చింది. దీనిపై స్పందించిన ఏజీ ప్రభుత్వ నిర్ణయానికి రెండ్రోజుల సమయం కావాలన్నారు. అలాగే నోటిఫికేషన్ ఎప్పుడు ఇస్తారని ఈసీని హైకోర్టు అడ్గగా ఏ క్షణంలోనైనా నోటిఫికేషన్ ఇస్తామని ఈసీ రిప్లై ఇచ్చింది. ఒకవేళ నోటిఫికేషన్ వచ్చినా విచారిస్తామని స్పష్టం చేసింది న్యాయస్థానం. మొన్నటిదాకా ఇదిగో నోటిఫికేషన్ అదిగో నోటిఫికేషన్ అంటూ ప్రచారం జరిగింది. ఇప్పుడేమో కావాలంటే ఎన్నికలు వాయిదా వేసుకోవచ్చని హైకోర్టు సలహా ఇస్తోంది. అంతేకాదు ప్రభుత్వ నిర్ణయానికి రెండ్రోజుల సమయాన్ని కేటాయించింది. దీంతో స్థానిక సంస్థల ఎన్నికలపై సస్పెన్స్ నెలకొంది. మరి ప్రభుత్వం ఏం చేయబోతోంది? ఈసీ ఎలా ముందుకెళ్లనుందన్నదే ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.

# సౌర విద్యుత్ గ్రామంగా ముఖ్యమంత్రి స్వగ్రామం కొండారెడ్డిపల్లి

**దేశంలో రెండో గ్రామం**

**దక్షిణ భారత దేశంలో మొదటి గ్రామం**



సంపూర్ణ సౌర విద్యుత్ గ్రామంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వగ్రామం కొండారెడ్డిపల్లి గుర్తింపు పొందనుంది. నాగర్ కర్నూల్ జిల్లా వంగూర్ మండలంలో అచ్చంపేట నియోజక వర్గం పరిధిలో కొండారెడ్డిపల్లి గ్రామం ఉంది. దేశంలో రెండో గ్రామంగా, దక్షిణ భారతదేశంలో మొదటి గ్రామంగా తీర్చిదిద్దుటకు చేపట్టిన పనులు దాదాపు పూర్తయ్యాయి. %బ+ =జుణజూ% ద్వారా రూ 10.53 కోట్లతో 514 ఇండ్లతో , పాటు 11 ప్రభుత్వ భవనాలకు సౌర విద్యుత్ ప్రాజెక్టును ప్రభుత్వం మంజూరు చేసింది. ప్రతి ఇంటికి 3 %ఖౠ% స్థాపిత సామర్థ్యంతో 480 ఇండ్లకు సౌర విద్యుత్ వసతిని కల్పించారు. అలాగే 60 %ఖౠ% సామర్థ్యం కలిగిన 11 ప్రభుత్వ భవనాలకు సౌర విద్యుత్ పరికరాలు బిగించారు. మొత్తం సౌర విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం 1,500 %ఖౠ% ఉన్నది. మట్టి గోడలతో ఉన్న 34 ఇండ్ల కుటుంబాలు కూడా సౌర విద్యుత్ పరికరాలు ఏర్పాటుకు అనుకూలంగా ఉన్నాయి. ఈ కుటుంబాలకు ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పూర్తయిన వెంటనే, ఇండ్ల పైన సౌర విద్యుత్ పరికరాలు బిగించనున్నట్లు %బ+ =జుణజూ% ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా మేనేజర్ కె. మనోహర్ రెడ్డి తెలిపారు. కొండారెడ్డిపల్లి గ్రామం సౌర విద్యుత్ ఉత్పత్తి ప్రాజెక్టు మొత్తం వ్యయం రూ. 10.53 కోట్లు . అందులో రూ.7.96 కోట్ల వ్యయంతో సౌర విద్యుత్ పరికరాలు ఏర్పాటుకు కేటాయించారు. సౌర విద్యుత్ కు కేంద్ర ప్రభుత్వ సబ్సిడీ రూ.3.56 కోట్లు , %వీ/о ౣతీవఎఱవతీ జుఅవతీస్త్రఱవం% కంపెనీ నుండి కార్పోరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (%జూ=%) నిధుల నుండి రూ 4.092 కోట్లు భరించారు. మరో రూ 2.59 కోట్లను మౌలిక వసతుల అభివృద్ధికి ఖర్చు చేశారు. ప్రతి ఇంటి నుండి నెలకు 360 యూనిట్స్ విద్యుత్ ఉత్పత్తి అవుతుంది.(ప్రతి %ఖౠ% కు 120 యూనిట్స్ అవుతుంది) ఇండ్ల నుండి ఉత్పత్తి అయ్యే విద్యుత్ ను , ఇంటి వినియోగానికి పోగా,మిగిలిన విద్యుత్ ను గ్రిడ్ కు అనుసంధానం చేశారు. గ్రిడ్ కు పంపే విద్యుత్ యూనిట్ కు రూ 5.25 చొప్పున చెల్లించుటకు లబ్దిదారులతో విద్యుత్ పంపిణీ సంస్థ ఒప్పందం చేసుకున్నది. సెప్టెంబర్ నెలలో విద్యుత్ గ్రిడ్ కు గ్రామం మొత్తం నుండి సుమారు ఒక లక్ష యూనిట్స్ విద్యుత్ ఎగుమతి అయింది. తద్వారా రూ 5 లక్షలు ఆదాయాన్ని గ్రామస్తులు ఒక నెలలోనే ఆర్జించారు.

## కాంగ్రెస్-బీజేపీ దొందూ దొందే

-మొదటిపేజీ తరువాయి

రుణమాఫీ చేస్తా.. ఉరికి ఉరికి తెచ్చుకోండి అన్నాడు. కానీ ఇంత వరకు పూర్తిస్థాయిలో కాలేదు రుణమాఫీ. ఆరు గ్యారెంటీలు అన్నాడు.. ఎన్నో కథలు చెప్పిండు.. ఎన్నికల ముందు రేవంత్ రెడ్డి పొంకనాలు కొట్టిండు.. అఖరికి కొండారెడ్డి పల్లెలో కూడా పెన్షన్లు రాలేదు. అత్తకు 4 వేలు, కోడలికి 2,300 ఇవ్వలేదు. 2 వేల పెన్షన్ కూడా రెండు నెలలు ఎగ్గొట్టిండు. 18 ఏండ్లు నిండిన వారికి నెలకు రెండున్నర వేలు ఇస్తా అన్నాడు. ఇవ్వలేదు. అందుకే ఆయనను గుంట నక్క అనాల్సి వచ్చిందని కేటీఆర్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు గ్యారెంటీ కార్డులు పంచారు.. అందుకే అచ్చంపేటలో కాంగ్రెస్ బాకీ కార్డు పంచబోతున్నాం. ఆడపిల్లలకు మహాలక్ష్మి పథకం కింద ఒక్కొక్కరికి 55 వేలు బాకీ, కల్యాణలక్ష్మి కింద కేసీఆర్ లక్ష రూపాయాలు ఇస్తున్నడు.. నేను దాని మీదకెళ్లి తులం బంగారం ఇస్తా అన్నాడు.. ఇప్పటి వరకు 8 లక్షల పెళ్లిల్లు అయ్యాయి. మరి 8 లక్షల తులాల బంగారం అడుగుదాం. వికలాంగుల పెన్షన్ల కింద ఒక్కొక్కరికి 44 వేలు బాకీ ఉన్నాడు. ఈ బాకీ కార్డు గ్రామగ్రామానికి గడప గడపకు పోవాలి.. ఈ బాకీ కార్డే బ్రహ్మాస్త్రం కావాలి. ఓట్లు అడగడానికి వచ్చినప్పుడు నిలదీయాలి కాంగ్రెసోళ్లను. ఓటుకు ఎంతిస్తే అంత తీసుకోండి.. బాకీ కార్డు ముందర పెట్టి నిలదీయండి అని కేటీఆర్ సూచించారు.

**కాంగ్రెస్-బీజేపీ దొందూ దొందే**

కాంగ్రెస్-బీజేపీ దొందూ దొందే.. తెలంగాణలో నడుస్తున్నది కాంగ్రెస్, బీజేపీల జాయింట్ వెంచర్ ప్రభుత్వం అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇద్దరూ కలిసే తెలంగాణను బొంద పెట్టే ప్రయత్నం చేస్తున్నారు అని కేటీఆర్ పేర్కొన్నారు. అచ్చంపేట నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ జనగర్జన సభలో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు. తెలంగాణలో కొత్త జిల్లాలు ఏర్పాటు చేసుకుంటే.. ఇప్పటి వరకు బీజేపీ ప్రభుత్వం కొత్త నవోదయ స్కూల్ ఇవ్వలేదు. నాగర్‌కర్నూల్ జిల్లాకు నవోదయ స్కూల్ రాలేదు. కాంగ్రెస్, బీజేపీ 12 ఏండ్లుగా సతాయిస్తు వస్తున్నాయి. ఒక గుడికి పైసలు ఇవ్వలేదు.. ఒక బడికి పైసలు ఇవ్వలేదు. కాంగ్రెస్ బీజేపీ దొందూ దొందే.. ఇద్దరూ కలిసి తెలంగాణను బొంద పెట్టే ప్రయత్నం చేస్తున్నారు. రాజకీయంగా మనల్ని ఎదుర్కోలేకనే కేసీఆర్‌ను అప్రతిష్టపాలు చేస్తున్నారు అని కేటీఆర్ మండిపడ్డారు. ఇద్దరు కలిసి ఉన్నారని ఎందుకు అంటున్నానంటే.. కాంగ్రెస్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిపై ఈడీ రైడ్స్ జరిగాయి ఏడాది క్రితం. ఇంట్లోకి మెషీన్లు పోతున్నాయి.. గుట్టలు గుట్టలుగా పైసలు ఉన్నాయని వార్తలు వచ్చాయి.. ఏడాది అయినా మంత్రి, ఈడీ నోరు విప్పడం లేదు. కాంగ్రెస్, బీజేపీ నేతలు కూడా మాట్లాడం లేదు. ఇద్దరు కలిసిమెలిసి అండర్ స్టాండింగ్‌లో పని చేసుకుంటున్నారు. అందుకే గుర్తు పెట్టుకోండి. ఇక్కడ ఉన్నది కాంగ్రెస్ ప్రభుత్వం కాదు.. తెలంగాణలో ఉన్నది జాయింట్ వెంచర్ ప్రభుత్వం.. కాంగ్రెస్, బీజేపీ కలిసి నడుపుతున్న ప్రభుత్వం తప్ప ఇది కాంగ్రెస్ ప్రభుత్వం కాదు.. కాబట్టి రెండు పార్టీలను బొందపెట్టేందుకు అచ్చంపేటలోనే బ్రహ్మాండమైన అవకాశం ఉంది.. స్థానిక సంస్థల ఎన్నికల్లో మీరు సత్తా చూపిస్తారని ఆశిస్తున్నాను అని కేటీఆర్ తన ప్రసంగాన్ని ముగించారు.

## తెలంగాణ గ్రూప్-2 ఫలితాలు విడుదల

-మొదటిపేజీ తరువాయి

4.శ్రీలత, 5.స్నేహ నిలిచారు.

గ్రూప్-2 సర్వీసులకు సంబంధించి 18 కేటగిరీల్లో 783 ఉద్యోగాల భర్తీకి టీజీపీఎస్సీ 2022 డిసెంబర్ 29న నోటిఫికేషన్ జారీ చేసింది. 2023 జనవరి 18నుంచి ఫిబ్రవరి 16వ తేదీ వరకు... దాదాపు నెలరోజుల పాటు ఆన్‌లైన్ పద్ధతిలో దరఖాస్తులు స్వీకరించింది. 5,51,855 మంది దరఖాస్తు చేసుకోగా పరీక్షలు దాదాపు మూడుసార్లు వాయిదా పడ్డాయి. చివరకు గతేడాది డిసెంబర్ 15, 16 తేదీల్లో.. రాష్ట్రవ్యాప్తంగా 33 జిల్లాల్లో ఏర్పాటు చేసిన 1,368 పరీక్షా కేంద్రాల్లో పరీక్షలు నిర్వహించింది. ఆ పరీక్షా ఫలితాలు కొద్ది సేపటి క్రితం విడుదలయ్యాయి.

## రద్దీకి అనుగుణంగా ప్రత్యేక బస్సులు

-మొదటిపేజీ తరువాయి

ప్రభాకర్ ఇవాళ టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. సద్దుల బతుకమ్మ, దసరా పండుగ సందర్భంగా సొంతూళ్లకు వెళ్లే వారికి రవాణాపరమైన ఇబ్బందులు తలెత్తకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాలు జారీ చేశారు. హైదరాబాద్‌లో ప్రధాన రద్దీ ప్రాంతాలైన ఉప్పల్, ఎల్బీనగర్, ఆరాంఘర్, తదితర ప్రాంతాలకు ప్రయాణికులకు సౌకర్యాలు కల్పించాలని సూచించారు.

ప్రతి బస్ స్టేషన్‌లోనూ ప్రత్యేక అధికారిని నియమించాలని, అక్కడ రద్దీకి అనుగుణంగా ప్రత్యేక బస్సులను అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. ఆర్ఎంలు, డిప్యూటీ ఆర్ఎంలు, డీఎంలతో పాటు ఉన్నతాధికారులందరూ క్షేత్రస్థాయిలో ఉంటూ.. 97 డిపోలు 340 బస్ స్టేషన్లు సమన్వయం చేసుకొని ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చాలని ఆదేశించారు. దసరా నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా 7754 స్పెషల్ బస్సులను టీజీఎస్ఆర్టీసీ నడుపుతున్నట్లు మంత్రి దృష్టికి ఆర్టీసీ ఉన్నతాధికారులు తీసుకెళ్లారు. సద్దుల బతుకమ్మ ఈ నెల 30న, దసరా అక్టోబర్ 2న ఉన్నందున.. ఈ శనివారం నుంచే సొంతూళ్లకు ప్రయాణికుల రద్దీ ఎక్కువగా ఉండే అవకాశముండటంతో ఆ మేరకు ప్రత్యేక బస్సులను అందుబాటులో ఉంచామని అధికారులు వివరించారు.

## దసరా రద్దీ.. కిటకిటలాడుతున్న బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు




**హైదరాబాద్:** బతుకమ్మ, దసరా పండుగల సందర్భంగా సొంతూళ్లకు వెళ్లే ప్రయాణికులతో ప్రధాన బస్టాండ్లు అన్నీ రద్దీగా మారాయి. ఎంజీబీఎస్, జేబీఎస్ బస్టాండ్లు ప్రయాణికులతో కిటకిటలాడుతున్నాయి. మరోపక్క సికింద్రాబాద్, కాచిగూడ రైల్వే స్టేషన్లు కిక్కిరిసిపోయాయి. సొంతూళ్లకు వెళ్లే ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా దక్షిణ మధ్య రైల్వే 2వేలకు పైగా ప్రత్యేక రైళ్లను, టీజీఎస్ఆర్టీసీ 7,754 ప్రత్యేక బస్సులను నడిపిస్తోంది. అయినప్పటికీ... ఏమాత్రం సరిపోవడంలేదని ప్రయాణికులు ఆరోపిస్తున్నారు. ఎంజీబీఎస్, జేబీఎస్‌తో పాటు ప్రధాన బస్టాప్‌లు కేపీహెచ్‌బీ కాలనీ, ఉప్పల్ క్రాస్ రోడ్స్, ఉప్పల్ బస్టాండ్, దిల్‌సుఖ్ నగర్, ఎల్బీనగర్, ఆరాంఘర్ తదితర ప్రాంతాల నుంచి ఆర్టీసీ ప్రత్యేక బస్సులను నడిపిస్తోంది. ఉమ్మడి కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్ జిల్లాలకు వెళ్లే బస్సులు అత్యంత రద్దీగా మారిపోయాయి. జేబీఎస్ బస్టాండ్‌లో బస్సుల కోసం ప్రయాణికులు పరుగులు తీస్తున్నారు. ప్రత్యేక బస్సుల్లో అదనంగా 50 శాతం వరకు అదనపు ఛార్జీలు వసూలు చేయనున్నట్లు యాజమాన్యం స్పష్టం చేసింది. దసరా, దీపావళి పండుగల సందర్భంగా రైలు ప్రయాణాలు భారీగా పెరిగాయి. వివిధ రాష్ట్రాల నుంచి ఉపాధి నిమిత్తం రాష్ట్రానికి వచ్చిన వాళ్లు...పండుగలను జరుపుకొనేందుకు సొంతూళ్లకు వెళ్తున్నారు. దీంతో సికింద్రాబాద్, నాంపల్లి, కాచిగూడ, లింగంపల్లి రైల్వే స్టేషన్లు రద్దీగా మారిపోయాయి. ప్రయాణికుల సౌకర్యార్థం దక్షిణ మధ్య రైల్వే 2 వేలకు పైగా ప్రత్యేక రైళ్లను నడుపుతోంది.



## 'స్పిరిట్' వైరల్.. ప్రభాస్ తండ్రిగా 'స్టార్ హీరో'!

హీరో ప్రభాస్ డైరెక్టర్ సందీప్‌రెడ్డి వంగా కాంబినేషన్‌లో వస్తున్న భారీ చిత్రం 'స్పిరిట్'... ఈ ప్రాజెక్ట్ గురించి ప్రకటన వచ్చిన సమయం నుంచి ఎలాంటి వార్త వచ్చినా సరే క్షణాల్లోనే వైరల్ అయిపోతుంది. అయితే, తాజాగా ఈ చిత్రానికి సంబంధించిన ఒక వార్త సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతుంది. ఈ మూవీలో ప్రభాస్ తండ్రిగా మెగా హీరో నటించబోతున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఈ సినిమాలో త్రిప్తి డిమ్రి హీరోయిన్‌గా నటిస్తున్న విషయం తెలిసిందే. సోషల్ మీడియాలో వస్తున్న తాజా నివేదికల ప్రకారం.. స్పిరిట్ చిత్రంలో మెగాస్టార్ చిరంజీవి నటిస్తున్నారని తెలుస్తోంది. ఈ ప్రాజెక్ట్ షూటింగ్ కోసం ఇప్పటికే ఆయన డేట్స్ ఇచ్చారని, ఈ సినిమాలో ప్రభాస్ తండ్రిగా ఆయన కనిపిస్తారని సమాచారం. ఇందులో ఆయన పాత్రకు చాలా ప్రాముఖ్యత ఉంటుందని టాక్. సందీప్‌రెడ్డి యానిమల్ సినిమాలో కూడా తండ్రి పాత్రకు చాలా ఎక్కువ ప్రాధాన్యతే ఉంటుంది. ఇదే క్రమంలోనే స్పిరిట్ మూవీలో ప్రభాస్ ఫాదర్ పాత్రకు కూడా ఎక్కువ స్పేస్ ఉంటుందని ఇండస్ట్రీలో ప్రచారం ఉంది. సందీప్ రెడ్డికి ఇష్టమైన నటుడు చిరంజీవి ఆయనతో ఒక ఫుల్ లెన్త్ సినిమా ఛాన్స్ వస్తే చేయాలని ఉందని కూడా చెప్పారు. ఇంతలో ఇలా స్పిరిట్‌లో చిరు భాగమైతే ఆయన సంతోషానికి హద్దులు ఉండవని చెప్పవచ్చు. సందీప్ ఆఫీస్‌తో పాటు తన ఇంట్లో కూడా చిరు ఫోటో ఉంటుంది. అంతలా మెగాస్టార్‌ను సందీప్‌రెడ్డి ఇష్టపడుతాడు. చిరంజీవి కూడా సందీప్, ప్రభాస్ ఇద్దరినీ చాలా ఇష్టపడుతారు. ఈ కాంబినేషన్ సెల్యులాయిడ్‌పై స్థిరపడితే.. ఇంకేముంది బాక్సాఫీస్ కలెక్షన్స్ మోత మోగాల్సిందే.. ఈ కాంబినేషన్ సినిమా వ్యాపారం పరంగా కూడా పాన్ ఇండియా రేంజ్‌లో చాలామందిని ఆకర్షిస్తుంది. అదనంగా, ఈ చిత్రంలో ప్రభాస్, సంజయ్ దత్ అన్నదమ్ములుగా కనిపిస్తారని ప్రచారం కూడా జరుగుతోంది. వారిద్దరూ ఇప్పటికే రాజా సాబ్ కోసం పనిచేస్తున్నారు. ఇప్పుడు, అందరి మనస్సులో వచ్చే పెద్ద ప్రశ్న ఏమిటంటే, చిరంజీవి ఈ చిత్రంలో భాగం కావడానికి ఖచ్చితంగా అంగీకరిస్తారా? ఇదే సందేహం చాలామందిలో ఉంది. నిజమే అయితే, ఫ్యాన్స్‌కు పండగే అవుతుంది. ప్రస్తుతానికి విశ్వంభర, మన శంకర వర ప్రసాద్ సినిమాలతో చిరంజీవి బిజీగా ఉన్నారు. రామ్ చరణ్, సందీప్ కాంబినేషన్‌లో ఒక సినిమా రానుందన కూడా కొద్దిరోజులుగా ప్రచారం ఉంది. అయితే, పెద్ది సినిమా తర్వాత ఈ మూవీ ఉంటుందని టాక్.



## అనుదీప్‌తో సినిమా చేస్తున్నా.. కామెడీ చేయడం చాలా కష్టమైన పని

శ్రీవిష్ణు నటించిన అల్లూరి సినిమాతో తెలుగు ప్రేక్షకులకు హాయ్ చెప్పింది అస్సామీ సుందరి కయాదు లోహర్ . ఈ ఏడాది ప్రదీప్ రంగనాథన్ నటించిన డ్రాగన్ మూవీతో కోలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చింది. ఈ ముద్దుగుమ్మ జాతిరత్నాలు డైరెక్టర్ అనుదీప్‌తో సినిమా చేస్తుందట. ఈ విషయాన్ని ఓ ఇంటర్వ్యూలో షేర్ చేసుకుంది. అంతేకాదు కామెడీ చేయడం ఎంత కష్టమో చెప్పింది కయాదు లోహర్. నేను అనుదీప్ డైరెక్షన్‌లో వస్తోన్న ఓ సినిమాలో నటిస్తున్నా. ఈ మూవీ పూర్తిగా కామెడీ బ్యాక్‌డ్రాప్‌లో సాగుతుంది. సినిమాలోని చాలా డైలాగ్స్ షూటింగ్ స్పాట్‌లో ఆలోచించి రాసినవే. ప్రతీ ఐదు నిమిషాలకోసారి వచ్చే సీన్ కొత్తగా చాలా ఎంటర్‌టైనింగ్‌గా ఉంటుందంటూ చెప్పుకొచ్చింది కయాదు లోహర్. కామెడీ చేయడం చాలా కష్టమైన పని. ఎందుకంటే నేను అనుదీప్ సార్‌తో ఓ సినిమా చేస్తున్నా. కామెడీ చాలా కష్టమని తెలుసుకున్నా. ఎందుకో నాకు తెలియదు కానీ దానికి భాష కూడా ముఖ్యమే. మీకు భాష తెలిసినప్పుడు దాని అర్థమేంటో.. ఆ సంస్కృతి ఏంటో మీకు తెలుస్తుంది. తద్వారా కామెడీ కూడా సహజంగానే వస్తుంది. సంస్కృతితోపాటు ప్రేక్షకుల నాడి తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంటుంది. నాకు నవ్వించే స్వభావం ఉందని నమ్ముతా. కానీ కామెడీ చేయాల్సి వస్తే మాత్రం అది చాలా కష్టమైన పని. అది షూటింగ్ చేసేటప్పుడు చాలా చాలా కష్టంగా ఉంటుంది. ప్రతీ పంచ్ సరిగ్గా వేయాలి.. ప్రతీ టేక్‌ను సరైన విధంగా వచ్చేలా చూసుకోవాలి. కామెడీ అనేది స్క్రిప్ట్‌పై ఆధారపడే కాకుండా స్పాట్‌లో ఆయన (అనుదీప్)చాలా డైలాగ్స్‌తో రాస్తుంటారు. నాకు ఒక డైలాగ్ ఉందంటే మళ్లీ ఐదు నిమిషాల తర్వాత మరో డైలాగ్ వస్తుంటుంది. ఈ సంభాషణలు, కామెడీ ప్రతీ సారి కొత్తగా మారుతూనే ఉంటాయి. ఒక నా భాష (అస్సామీ)లో కామెడీ చేస్తే అంత కష్టం కాదు. కానీ వేరే భాషలో చేయాలంటే చాలా కష్టం అంటూ చెప్పుకొచ్చింది కయాదు లోహర్. ఇప్పుడీ కామెంట్స్ నెట్టింట వైరల్ అవుతుండగా.. ఇంతకీ అనుదీప్ కయాదు లోహర్‌ను ఎలా చూపించబోతున్నాడన్నది సర్వత్రా ఆసక్తి నెలకొంది. కయాదు లోహర్ 2021లో ముగిల్‌పేట అనే కన్నడ మూవీతో ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చింది. ఆ తర్వాత మలయాళంలో పాథోన్‌పథం నూట్టుండు సినిమాలో నటించిన ఈ బ్యూటీ అనంతరం శ్రీ విష్ణు సరసన 'అల్లూరి' చిత్రంతో టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చింది. మరోవైపు మరాఠీలో కూడా నటించింది.

## తిలక్ వర్మ అదరహో... ఆసియా కప్ మనదే..

**ఫైనల్లో పాక్‌పై టీమిండియా థ్రిల్లింగ్ విక్టరీ!**
**ఆసియా కప్ 2025 ఫైనల్లో పాకిస్థాన్‌పై భారత్ ఘన విజయం**
**5 వికెట్ల తేడాతో గెలిచి ఛాంపియన్‌గా నిలిచిన టీమిండియా**
**నాలుగు వికెట్లతో పాక్‌ను దెబ్బతీసిన స్పిన్నర్ కుల్దీప్ యాదవ్**
**అజేయ అర్ధశతకంతో జట్టును గెలిపించిన తిలక్ వర్మ**
**కీలక సమయంలో రాణించిన శివమ్ దూబే**
**దుబాయ్ వేదికగా జరిగిన ఉత్కంఠభరిత ఫైనల్**

ఆసియా కప్ 2025లో భారత జట్టు ఛాంపియన్‌గా అవతరించింది. దుబాయ్ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో ఆదివారం జరిగిన ఉత్కంఠభరిత ఫైనల్ మ్యాచ్‌లో చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్‌పై 5 వికెట్ల తేడాతో టీమిండియా అద్భుత విజయం సాధించింది. బౌలింగ్‌లో కుల్దీప్ యాదవ్ మాయాజాలం చేయగా, బ్యాటింగ్‌లో యువ ఆటగాడు తిలక్ వర్మ అజేయ హాఫ్ సెంచరీతో జట్టును విజయతీరాలకు చేర్చాడు. 147 పరుగుల ఛేజింగ్ లో టీమిండియా 19.4 ఓవర్లలో 5 వికెట్లకు 150 పరుగులు చేసింది. 147 పరుగుల సాధారణ లక్ష్యంతో బరిలోకి దిగిన భారత్‌కు ఆరంభంలోనే గట్టి ఎదురుదెబ్బ తగిలింది. అభిషేక్ శర్మ (5), కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ (1), శుభ్‌మన్ గిల్ (12) స్వల్ప స్కోర్లకే పెవిలియన్ చేరడంతో 20 పరుగులకే 3 వికెట్లు



కోల్పోయి కష్టాల్లో పడింది. ఈ క్లిష్ట సమయంలో తిలక్ వర్మ (69 నాటౌట్), సంజూ శాంసన్ (24)తో కలిసి ఇన్నింగ్స్‌ను చక్కదిద్దే ప్రయత్నం చేశాడు. శాంసన్ ఔటయ్యాక క్రీజులోకి వచ్చిన శివమ్ దూబే (33)తో కలిసి తిలక్ వర్మ కీలక భాగస్వామ్యం నెలకొల్పాడు. దూబే కేవలం 22 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్సర్లతో వేగంగా ఆడి మ్యాచ్‌ను భారత్ వైపు తిప్పాడు. చివర్లో దూబే ఔటైనా, తిలక్ వర్మ సంయమనంతో ఆడి జట్టును గెలిపించాడు. పాక్ సీనియర్ పేసర్ హరీస్ రవూఫ్ విసిరిన చివరి ఓవర్లో టీమిండియా విజయానికి 10 పరుగులు అవసరం కాగా... తిలక్ వర్మ ఓ సిక్సర్ కొట్టడంతో మ్యాచ్ భారత్ వైపు మొగ్గింది. రింకూ సింగ్ విన్నింగ్ షాట్ గా ఫోర్ కొట్టడంతో భారత్ టోర్నీ విజేతగా అవతరించింది. అంతకుముందు టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకున్న భారత్... పాకిస్థాన్‌ను కట్టడి చేసింది. పాక్ ఓపెనర్లు సాహిబ్జాదా ఫర్హాన్ (57), ఫఖర్ జమాన్ (46) రాణించినా, మిగతా బ్యాటర్లు విఫలమయ్యారు. ముఖ్యంగా భారత స్పిన్నర్ కుల్దీప్ యాదవ్ 4 ఓవర్లలో 30 పరుగులిచ్చి 4 కీలక వికెట్లు పడగొట్టి పాక్ పతనాన్ని శాసించాడు. అతనికి తోడుగా జస్ప్రీత్ బుమ్రా, అక్షర్ పటేల్, వరుణ్ చక్రవర్తి తలా రెండు వికెట్లు తీయడంతో పాకిస్థాన్ 19.1 ఓవర్లలో 146 పరుగులకే ఆలౌట్ అయింది. భారత బౌలర్ల సమష్టి ప్రదర్శన, ఆ తర్వాత తిలక్ వర్మ బాధ్యతాయుతమైన ఇన్నింగ్స్‌తో టీమిండియా ఆసియా కప్‌ను కైవసం చేసుకుంది. భారత్ ఆసియా కప్ గెలవడం ఇది 9వ సారి కావడం విశేషం. కాగా, ఈసారి ఆసియా కప్ లో భారత్, పాకిస్థాన్ జట్లు మూడు సార్లు తలపడగా, అన్నింటా భారత జట్టే విజయం సాధించింది. ఆసియా కప్ చరిత్రలో భారత్-పాక్ జట్లు ఫైనల్ లో తలపడడం ఇదే మొదటిసారి కాగా, భారత్ తన ఆధిపత్యాన్ని నిరూపించుకుంది.

## కామెంటరీ బాక్స్‌లోనూ మహిళలే.. మిథాలీ, అంజుమ్ చోప్రాకు ఛాన్స్

మహిళల వన్డే ప్రపంచ కప్ పోటీలకు కౌంట్‌డౌన్ మొదలైంది. మరో రెండు రోజుల్లో అహ్మదాబాద్ స్టేడియం వేదికగా మెగా టోర్నీ ప్రారంభం కానుంది. మహిళా సాధికారితను చాటేలా ఈ ప్రపంచకప్‌ను నిర్వహించాలని అంతర్జాతీయ క్రికెట్ మండలి భావిస్తోంది. అందుకే.. ఇప్పటికే పూర్తిగా మహిళా అంపైర్లు, రిఫరీలతో కూడిన బృందాన్ని ఎంపిక చేసింది. ఇప్పుడు కామెంటటేర్స్‌గానూ అతివలకే పెద్ద పీట వేసింది ఐసీసీ. భారత వెటరన్ మిథాలీ రాజ్‌తో పాటు పలువురు మాజీ క్రికెటర్లు తమదైన వ్యాఖ్యానంతో అభిమానులను అలరించనున్నారు. భారత్, శ్రీలంక ఆతిథ్యమిస్తున్న వరల్డ్ కప్ పోటీలతో మహిళా క్రికెట్‌లో కొత్త అధ్యాయం మొదలపెట్టింది ఐసీసీ. విజేతలకు ఇచ్చే ప్రైజ్‌మనీని భారీగా పెంచడమే కాకుండా పూర్తిగా మహిళా బృందంతో కూడిన అంపైర్లు, రిఫరీలను ఎంపికచేసింది. ఇక కామెంటరీ బాక్స్‌లోనూ మహిళలకే అధిక ప్రాధాన్యం ఇచ్చింది. ఈసారి మెగా టోర్నీ మ్యాచ్‌ల సందర్భంగా మాజీ క్రికెటర్లు తమదైన విశ్లేషణతో సందడి చేయనున్నారు. ఇందులో టీమిండియా మాజీలు మిథాలీ రాజ్, సనా మిర్, అంజుమ్ చోప్రా లకు చోటు దక్కింది. వరల్డ్ కప్ విజేతలైన మెల్ జోన్స్, ఇషా గుహ, స్టాసీ అన్ కింగ్, జులియా ప్రైస్‌కూడా కామెంటరీ ప్యానెల్‌లో ఉన్నారు. 'స్వదేశంలో వరల్డ్ కప్ మ్యాచ్‌లను వీక్షించడం నిజంగా గొప్ప అనుభూతి. ప్రపంచ క్రికెట్లో ఇదొక వేడుక మాత్రమే కాదు భావితరం అమ్మాయిలకు స్ఫూర్తిగా



నిలిచే టోర్నీ. మాజీ క్రికెటర్‌గా ప్రపంచ కప్‌లో భాగం కావడంచాలా సంతోషంగా ఉంది. కామెంటరీ బాక్స్ నుంచి ఆటకు సంబంధించిన అప్‌డేట్స్ పంచుకునేందుకు ఉత్సాహంగా ఎదురుచూస్తున్నా' అని మిథాలీ వెల్లడించింది. ప్రపంచ కప్ కామెంటేటర్స్ బృందంలోకి వరల్డ్ కప్ హీరోలను తీసుకుంది ఐసీసీ. వీళ్లలో దినేశ్ కార్తిక్, అరోన్ ఫించ్, కార్లోస్ బ్రాత్‌వైట్ వంటి పలువురు దిగ్గజ ఆటగాళ్లు ఉన్నారు. అలానే.. రెగ్యులర్ కామెంటేటర్లు కటే మార్టిన్, ఇయాన్ బిషప్, నాటాష ఫర్రంట్, రస్సెల్ అర్నాల్డ్.. నటాలీ జెర్మనోస్, అలాన్ విల్కిన్స్, కాస్ నాయుడు, రౌనక్ కపూర్, జతిన్ సప్రూలు సైతం తమ కామెంటరీతో ఫ్యాన్స్‌ను అలరించనున్నారు.

## స్పోర్ట్స్

## టీమిండియాకు ఇద్దరు కొత్త సెలక్టర్లు



భారత పురుషుల సీనియర్ క్రికెట్ జట్టు సెలక్షన్ కమిటీలో రెండు మార్పులు జరిగాయి. ఎస్.శరత్, సుబ్రతో బెనర్జీ స్థానాల్లో ఇద్దరు టీమిండియా మాజీ క్రికెటర్లు సెలక్టర్లుగా నియమితులయ్యారు. అజిత్ అగార్కర్ నేతృత్వంలోని సెలక్షన్ కమిటీలో ప్రజ్ఞాన్ ఓజా, రుద్ర ప్రతాప్ సింగ్ చేరారు. ముంబైలో ఆదివారం జరిగిన భారత క్రికెట్ నియంత్రణ మండలి సర్వసభ్య సమావేశంలో బోర్డు ప్రజ్ఞాన్ ఓజా, ఆర్పీ సింగ్‌ల నియామకాన్ని ఖరారు చేసింది. కాగా ఖాళీ అయిన సెలక్టర్ల పోస్టులకు ఈ నెల ఆరంభంలో బీసీసీఐ దరఖాస్తులు ఆహ్వానించిన విషయం తెలిసిందే.

**అర్హతలు ఇవే**

బీసీసీఐ నిబంధనల ప్రకారం.. సెలక్టర్‌గా ఎంపిక కావాలంటే.. అంతర్జాతీయ స్థాయిలో కనీసం ఏడు టెస్టులు లేదంటే 30 ఫస్ట్‌క్లాస్ మ్యాచ్‌లు లేదా 10 వన్డేలు, 20 ఫస్ట్‌క్లాస్ మ్యాచ్‌లు ఆడి ఉండాలి. అంతేగాక ప్రొఫెషనల్ క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించి కనీసం ఐదు సంవత్సరాల వ్యవధి పూర్తై ఉండాలి. అంతేకాదు గత ఐదేళ్ల కాలంలో బీసీసీఐకి సంబంధించిన ఏ క్రికెట్ కమిటీలోనూ భాగమై ఉండరాదు.

**ఇద్దరూ టీమిండియా బౌలర్లే**

ఇక ఒడిశాకు చెందిన 39 ఏళ్ల ప్రజ్ఞాన్ ఓజా టీమిండియా తరఫున 24 టెస్టులు, 18 వన్డేలు, ఆరు టీ20 మ్యాచ్‌లు ఆడాడు. ఈ ఎడమచేతి వాటం స్పిన్నర్ టెస్టుల్లో 113, వన్డేల్లో 21, టీ20లలో పది వికెట్లు పడగొట్టాడు. 2008 నుంచి 2013 వరకు అంతర్జాతీయ క్రికెట్ ఆడిన ఓజా.. 2015లో ఐపీఎల్‌కు రిటైర్మెంట్ ప్రకటించాడు. మరోవైపు.. ఉత్తరప్రదేశ్ లెఫ్టార్మ్ పేసర్ ఆర్పీ సింగ్ అంతర్జాతీయ స్థాయిలో 14 టెస్టులు, 58 వన్డేలు, 10 టీ20లు ఆడి.. ఆయా ఫార్మాట్లలో 40, 69, 15 వికెట్లు కూల్చాడు. 2005లో టీమిండియా తరఫున అరంగేట్రం చేసిన ఆర్పీ సింగ్.. 2011లో భారత్ తరఫున చివరి మ్యాచ్ ఆడేశాడు. ఇక 2016లో ఐపీఎల్‌కు కూడా గుడ్‌బై చెప్పేశాడు.

**వారికి మొండిచేయి**

ఈ నేపథ్యంలో అన్ని అర్హతలు కలిగి ఉన్నందున ప్రజ్ఞాన్ ఓజా, ఆర్పీ సింగ్ టీమిండియా జాతీయ సెలక్టర్లుగా ఎంపికయ్యారు. సౌత్ జోన్ నుంచి ఓజా దరఖాస్తు చేసుకోగా.. సెంట్రల్ జోన్ నుంచి ఆర్పీ సింగ్ సెలక్టర్ రేసులో నిలిచాడు. వీరితో పాటు ప్రవీణ్ కుమార్, అమేయ్ ఖురాసియా, ఆశిశ్ విన్‌స్టన్ జైదీ, శక్తి సింగ్ పోటీ పడగా.. ఓజా, ఆర్పీ సింగ్ మాత్రమే సఫలమయ్యారు.

PRINTED AND PUBLISHED BY PANUTULA PRIYANKA, ON BEHALF OF PANUTULA PRIYANKA, PRINTED AT M/S.PARAHUSHAR PRINTING PUBLICATION, 1-4-36, SRINAGAR COLONY, MAHABUBABAD, WARANGAL TELANGANA -506101.AND PUBLISHED AT #H.NO.12-155, RAVINDER REDDY COMPLEX, NEAR HANUMANTEMPLE, IDA BOLLARAM MUNICIPALITY, JINNARAM MANDAL, SANGAREDDY DIST - 502325, TELANGANA STATE. EDITOR: PANUTULA PRIYANKA. RNI NO: TGTEL/25/A1872, Email: mathrubhoomiceo@gmail.com, Phone: 9182698313.